# నమస్తే హైదరాబాద్

మీ గళం.. మా కలం...

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

రంగారెడ్డి Rangareddy | గురువారం 12-11-2026 THURSDAY 12-11-2026 | సంపుటి: 15 Volume: 15 | సంచిక: 152 Issue : 152 | పేజీలు : 8 Page's: 8 | వెల: 3/- Rs: 3/-


కోరికలు పరిమితంగా ఉంటే బాధలూ తక్కువే ఉంటాయి

– రమణ మహర్షి

## బీజేపీ పాలిత గుజరాత్‌లో మైనార్టీ రిజర్వేషన్

# ఎందుకు తాలగించటం లేదు

- బంజారాహిల్స్‌లో జాతీయ విద్యా, మైనార్టీల సంక్షేమ దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.
- 4 శాతం ప్రత్యేక రిజర్వేషన్‌తో మైనార్టీలకు విద్య, ఉద్యోగ అవకాశాలు పెరిగాయన్నారు.
- పేదల ఓట్లను భారీగా తొలగిస్తున్నారు



**హైదరాబాద్, నవంబర్ 11: (నమస్తే హైదరాబాద్):** కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలకు విద్య, ఉద్యోగాల్లో 4 శాతం రిజర్వేషన్లు కల్పించిందని సీఎం రేవంత్?రెడ్డి తెలిపారు. సచార్ కమిటీ సూచన మేరకు మైనార్టీలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించిందన్నారు. దీంతో మైనార్టీలకు విద్య, ఉద్యోగ అవకాశాలు పెరిగాయని తెలిపారు. బంజారాహిల్స్‌లో జాతీయ విద్యా, మైనారిటీల సంక్షేమ దినోత్సవంలో సీఎం పాల్గొన్నారు. మైనార్టీశాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆ శాఖ మంత్రి అజారుద్దీన్?తో కలిసి పరిశీలించారు.మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్ తొలగించాలని బీజేపీ డిమాండ్? చేస్తోందని సీఎం చెప్పారు. గుజరాత్‌లోనూ మైనార్టీలకు రిజర్వేషన్ అమలు చేస్తున్నారని, మరి అక్కడెందుకు తొలగించడం లేదని నిలదీశారు. గుజరాత్‌లో తొలగించడం లేదు కానీ, తెలంగాణలో రిజర్వేషన్?లు తీసేస్తామని బీజేపీ నేతలు అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనార్టీలను ఓటుహక్కుకు కూడా దూరం చేయాలని బీజేపీ కుట్ర చేస్తోందని మండిపడ్డారు. సర్ పేరిట మైనార్టీలు, ఎస్టీలు, ఆదివాసీలు, పేదల ఓట్లను భారీగా తొలగిస్తున్నారని ఆరోపించారు.“ఈ ప్రభుత్వం

మిగతా 2లో...

## తెలంగాణ బిడ్డలు అగ్ర దేశాలతో పోటీపడేలా

# విద్యా సంస్కరణలు

- కాజీపేటలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన భట్టి విక్రమార్క
- సుమారు రూ.11 కోట్ల వ్యయంతో అందుబాటులోకి రానున్న నూతన పాఠశాల భవనం



**హైదరాబాద్ (నమస్తే హైదరాబాద్):** పేద బిడ్డలకు ప్రపంచ స్థాయి విద్యను అందించడమే లక్ష్యమన్న డిప్యూటీ సీఎంతెలంగాణ బిడ్డలు ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదిగేలా రాష్ట్ర ప్రభుత్వం విద్యారం గంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోందని

మిగతా 2లో...

## ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌పై

# టీజీ సీఎస్ సమీక్ష.



**హైదరాబాద్, నవంబర్ 11: (నమస్తే హైదరాబాద్):** తెలంగాణ వేదికగా జరగనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్- 2026లో పాల్గొనే క్రీడాకారులు, కోచ్‌లు, అతిథులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. బుధవారం సచివాలయం లో ఈ యూత్స్ గేమ్స్ నిర్వహణ, ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సీఎస్ సమీక్ష

మిగతా 2లో...

# ఆంధ్రాకు నీళ్లు..

## తెలంగాణకు వెక్కిళ్లు ఇచ్చిన సీఎం రేవంత్



**నిర్మల్, నవంబర్11:** తెలంగాణలో ప్రస్తుత కరువు ప్రకృతి తెచ్చింది కాదని.. కాంగ్రెస్ పాలకులు తెచ్చిన కరువని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. పట్టిసీమ వద్ద సీఎం చంద్రబాబు నీళ్లు ఎత్తి పోస్తుంటే.. సీఎం రేవంత్ రెడ్డి కన్నెపల్లి వద్ద నీటిని ఎత్తి పోయలేదని విమర్శించారు. నీటిని ఎత్తి పోస్తే ఇవాళ తెలంగాణ సస్య శ్యామలమయ్యేదని అన్నారు. ఆంధ్రాకు నీళ్లు.. తెలంగాణకు వెక్కిళ్లు ఇచ్చారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం నిర్మల్‌లోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించిన 'రైతు గర్జన' బహిరంగ సభలో కేటీఆర్ మాట్లాడారు. ఎన్నికల వేళ మాయ మాటలతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఆరోపించారు. ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా సరిగ్గా ఆ పార్టీ నెరవేర్చలేదని చెప్పారు. ప్రాజెక్టులను పడావు పెట్టారంటూ కాంగ్రెస్ నేతలపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. గోదావరి, కృష్ణా జలాలను వడిసి పట్టకుండా కిందకు వదిలి పెట్టారంటూ కాంగ్రెస్ నేతల తీరును ఎండగట్టారు.

మిగతా 2లో...

## సోనియా గాంధీ ఆత్మకథను

# సినిమాగా తెరకెక్కిస్తా



**సంగారెడ్డి, (నమస్తే హైదరాబాద్):** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ సోనియాగాంధీ ఆత్మకథ (బీ లాంగింగ్ ఏ జర్నీ ఆఫ్ లవ్) ఆధారంగా తెలుగులో సినిమా తెరకెక్కిస్తానని తెలంగాణ పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు

మిగతా 2లో...

# ఆటో, ఈవీ రంగాల్లో పెట్టుబడులే లక్ష్యం..

## పారిశ్రామికవేత్తలతో మంత్రి పొన్నం భేటీ

- మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ తొలి భేటీ
- సమావేశానికి హాజరైన 25 మంది ప్రముఖ పారిశ్రామికవేత్తలు
- వచ్చే నెలలో జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌పై దృష్టి
- తెలంగాణను అగ్రగామిగా నిలపడమే ధ్యేయమన్న మంత్రి



**హైదరాబాద్, (నమస్తే హైదరాబాద్):** తెలంగాణను ఆటోమొబైల్, ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) పెట్టుబడులకు ప్రధాన కేంద్రంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మరం చేసింది. వచ్చే నెలలో జరగనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026'ను దృష్టిలో ఉంచుకుని ఈ దిశగా కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఆటో, ఈవీ రంగాల కోసం కొత్తగా ఏర్పాటు చేసిన ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ తొలి సమావేశం జరిగిందిహైబ్రిడ్ విధానంలో జరిగిన ఈ సమావేశంలో సుమారు 25 మంది ప్రముఖ

మిగతా 2లో...

# హైదరాబాద్‌కు పూర్వవైభవం..

# ఇదే నా సంకల్పం




**హైదరాబాద్, (నమస్తే హైదరాబాద్):** మాదాపూర్‌లోని చరిత్రాత్మక తమ్మిడికుంట చెరువు కొత్త శోభను సంతరించుకుంది. పునరుద్ధరణ పనులను పూర్తి చేసుకున్న ఈ చెరువు (బుధవారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభంకానుంది. తమ్మిడికుంట చెరువు ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు. సిటీ ఆఫ్ లేక్స్‌గా హైదరాబాద్‌కు పూర్వవైభవం తీసుకురావడమే సంకల్పమని స్పష్టం చేశారు. భావితరాలకు ఉపయోగపడేలా తమ్మిడికుంట చెరువును అభివృద్ధి చేసినట్లు సీఎం తెలిపారు.రేవంత్ పోస్ట్..'ప్రజల సమక్షంలో నేడు తమ్మిడికుంట చెరువు ప్రారంభోత్సవం. చజఙఎశీటఝుఎవం గా హైదరాబాద్‌కు పూర్వవైభవం తీసుకురావడమే నా సంకల్పం. భావితరాలకు ఉపయోగపడేలా, హైడ్రా ఆధ్వర్యంలో 30 ఎకరాల్లో తమ్మిడికుంట చెరువును అద్భుతంగా అభివృద్ధి చేసి, నేడు ప్రజలకు అంకితం

మిగతా 2లో...

## ఎత్తిపోతల పునరుద్ధరణకు

# రూ.632 కోట్లు



- ఖరీఫ్ నాటికి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు సిద్ధం కావాలి
- రూ.632 కోట్లతో 789 ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు
- ఖరీఫ్ నాటికి సాగునీరు అందించేలా పనులు పూర్తి చేయాలన్న చంద్రబాబు
- జలహారతి కార్పొరేషన్
- ఆధ్వర్యంలో పథకాల పర్యవేక్షణ

**హైదరాబాద్, (నమస్తే హైదరాబాద్):** గత ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురై నిర్వీర్యమైన ఎత్తిపోతల పథకాలను (లిఫ్ట్ ఇరి గేషన్) తక్షణమే పునరుద్ధరిం చా లని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రాబోయే ఖరీఫ్ సీజన్ నాటికి ఈ పథకాల ద్వారా రైతులకు సాగునీరు అందించేలా యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సాగునీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాల నిర్వహణ, సౌర విద్యుత్ ఉత్పత్తి తదితర అంశాలపై నేడు ఆయన తన క్యాంపు కార్యాలయంలో

మిగతా 2లో...

## మహేశ్ గౌడ్‌తో ఎలాంటి గ్యాప్ లేదు..

# త్వరలోనే కొత్త జాబితా

- టీపీసీసీ మీడియా కమిటీ నియామకాల నిలిపివేతపై ఎంపీ చామల వివరణ
- కేవలం చిన్న సాంకేతిక సమస్య వల్లే జాబితా విడుదలలో జాప్యం జరిగిందని వెల్లడి
- మరికొన్ని పేర్లను చేర్చి త్వరలోనే పూర్తిస్థాయి కొత్త జాబితా ప్రకటిస్తామని ప్రకటన

**హైదరాబాద్, నవంబర్ 11: (నమస్తే హైదరాబాద్):** టీపీసీసీ మీడియా ప్యానలిస్టులు, కోఆర్డినేటర్లు, అధికార ప్రతినిధుల నియామకాల నిలిపివేత వ్యవహారంపై భువనగిరి ఎంపీ, టీపీసీసీ మీడియా అండ్ పబ్లిసిటీ వింగ్ చైర్మన్ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టతనిచ్చారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవని, ఇద్దరూ చర్చించుకునే ఈ జాబితాను సిద్ధం చేశామని ఆయన స్పష్టం చేశారు.



ఇటీవల మీడియా వింగ్‌కు సంబంధించి 20 మందితో కూడిన ప్యానలిస్టులు, సమన్వయకర్తలు, అధికార ప్రతినిధుల జాబితాను ఎంపీ చామల విడుదల చేశారు. అయితే, తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఈ నియామక ఉత్తర్వులను నిలిపివేస్తున్నట్లు తెలంగాణ కాంగ్రెస్ తన అధికారిక 'ఎక్స్' ఖాతా ద్వారా ప్రకటించింది. దీంతో పార్టీ వర్గాల్లో ఈ అంశం తీవ్ర గందరగోళానికి దారితీసింది. ఈ పరిణామాలపై చామల స్పందిస్తూ వివరాలు వెల్లడించారు. ఒక చిన్న సాంకేతిక

మిగతా 2లో...

## 'డబ్బులకు ఆశపడకుండా ఓటేయండి'

# గ్రాడ్యుయేట్లకు కవిత పిలుపు

**హైదరాబాద్, (నమస్తే హైదరాబాద్):** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎన్ని పోరాటాలు చేసినా మార్పు రావడం లేదని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వ కుంట్ల కవిత విమర్శలు గుప్పించారు. (బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. ఓటు ద్వారా ఇచ్చే తీర్పుతోనే మార్పు సాధ్య మన్నారు. త్వరలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయని తెలిపా రు. 4 కోట్ల మందిలో 80 లక్షల మంది గ్రాడ్యుయేట్లు ఉన్నారని చెప్పారు. అయితే 80 లక్షల్లో 10 లక్షల మంది కూడా నమోదు చేసుకోలేదన్నారు.ప్రతి ఒక్కరూ




ఓటరుగా నమోదు చేసుకోవాలని కవిత కోరారు. వారి ఓటుతో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు బుద్ధి చెప్పే అవకాశం ఉందన్నారు.

మిగతా 2లో...

## తెలంగాణలో వచ్చే ఏడాది నుంచే

# 10+2 విధానం




**హైదరాబాద్, నవంబర్ 11:** తెలంగాణలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి 10+2 విధానం అమలుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశిం చారు. (బుధవారం) విద్యాశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. తెలంగాణ విద్యావిధా నంలో సంస్కరణలు తీసుకురావాలని నిర్ణయించామని.. ఆధునిక అవసరాలకు అనుగుణంగా విద్యా విధానంలో మార్పులు తీసుకురావాల్సిందే అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే

మిగతా 2లో...

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237



# సంపాదకీయం

## దక్షిణాదికీ విస్తరిస్తున్న ఎస్ఐఆర్ వ్యతిరేక నిరసనలు

### - ఓటు హక్కుపై ఆందోళనలు.. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఉద్యమాలు ఎన్నికల జాబితాల సవరణలో పారదర్శకత ఏదీ?




భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమైనది. ప్రజలు తమ పాలకులను ఎన్నుకునేందుకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక ప్రజాస్వామ్య సాధనం ఓటు. అలాంటి ఓటు హక్కు విషయంలో ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, పౌర హక్కుల సంస్థలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. తొలుత ఉత్తరాది రాష్ట్రాల్లో తీవ్ర చర్చకు దారితీసిన ఈ ప్రక్రియ ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాలకూ విస్తరిస్తోంది. ఓటర్ల జాబితాల ప్రక్షాళన పేరుతో అర్హులైన పౌరుల ఓటు హక్కుకు భంగం కలగకూడదన్నదే నిరసనకారుల ప్రధాన డిమాండ్.**ఓటర్ల జాబితాల సవరణపై వివాదం**ఎన్నికల జాబితాల్లో నకిలీ ఓట్లు, మరణించిన వారి పేర్లు, ఒకే వ్యక్తికి పలు చోట్ల నమోదైన ఓట్లు తొలగించడం ప్రజాస్వామ్య ఎన్నికల నిర్వహణకు అవసరమే. ఓటర్ల జాబితాలు తప్పులు లేకుండా ఉండటం ఎన్నికల సంఘం బాధ్యత. అయితే ఈ ప్రక్రియలో నిజమైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా చూడటం అంతకంటే ముఖ్యమైనది. ఎస్ఐఆర్ ప్రక్రియలో పత్రాల పరిశీలన, వివరాల ధ్రువీకరణ, గణన ఫారాల పంపిణీ వంటి అంశాల్లో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమ పేర్లు జాబితాలో ఉన్నాయో లేదో తెలుసుకోవడం, అవసరమైన పత్రాలు సమర్పించడం, అధికారుల చుట్టూ తిరగడం సామాన్య ప్రజలకు భారంగా మారుతోందని పలువురు చెబుతున్నారు.**దక్షిణాదిలోనూ నిరసనల వెల్లువ**ఎస్ఐఆర్‌పై వ్యతిరేకత తెలంగాణలోనూ బలంగా వ్యక్తమవుతోంది. హైదరాబాద్‌లో పౌరసంఘాలు, ప్రజాస్వామిక సంస్థలు, విద్యార్థి సంఘాలు, కార్మిక సంఘాలు, సామాజిక కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. ఓటర్ల జాబితాల నుంచి అర్హులైన వారి పేర్లు తొలగించకూడదని, ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు నమ్మకం కలిగించాలని డిమాండ్ చేస్తున్నారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్ ప్రాంతంలో వివిధ ప్రజాసంఘాలు మానవహారంగా ఏర్పడి తమ నిరసనను వ్యక్తం చేశాయి. ఓటు హక్కును కాపాడాలని, ఓటర్ల జాబితాల సవరణలో పారదర్శకత పాటించాలని కోరాయి. ఎన్నికల సంఘం వ్యవహారశైలిపై కూడా విమర్శలు గుప్పించాయి.**తెలంగాణలో ఆందోళనలకు కారణాలేమిటి?**తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియపై పలు అనుమానాలు, అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి వంటి పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు పాత ఓటరు వివరాలు, నివాస మార్పులు, కుటుంబ సభ్యుల రికార్డులు, అవసరమైన పత్రాల సేకరణ సమస్యగా మారుతున్నాయి. ఉపాధి కోసం ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వలస వెళ్లిన కార్మికులు, అద్దె ఇళ్లలో నివసించే పేదలు, మహిళలు, వృద్ధులు, నిరక్షరాస్యులు ఈ ప్రక్రియలో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. చిరునామా మారినంత మాత్రాన ఓటు హక్కు కోల్పోయే పరిస్థితి రాకూడదు. పత్రాలు సమర్పించలేకపోయినంత మాత్రాన అర్హులైన పౌరులను ఓటర్ల జాబితా నుంచి తొలగించడం అన్యాయం అవుతుంది.**ఎన్నికల సంఘం బాధ్యత మరింత కీలకం**ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థ. ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించడంతో పాటు ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడం దాని బాధ్యత. ఓటర్ల జాబితాల సవరణ విషయంలో రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా వ్యవహరించాలి. ఏ పార్టీకి అనుకూలంగా లేదా వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటున్నారనే అనుమానాలకు అవకాశం ఇవ్వకూడదు. ప్రతి ఓటరు తన పేరు జాబితాలో ఉందో లేదో సులభంగా తెలుసుకునే విధానాన్ని అందుబాటులోకి తీసుకురావాలి. పేర్లు తొలగించే ముందు సంబంధిత వ్యక్తులకు తగిన సమాచారం ఇవ్వాలి. అభ్యంతరాలు తెలిపేందుకు, అవసరమైన పత్రాలు సమర్పించేందుకు తగిన సమయం కల్పించాలి. అధికారుల తప్పిదాల వల్ల అర్హులైన ఓటర్లు నష్టపోకుండా ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థ ఉండాలి.**పేదలు, వలస కార్మికులపై అదనపు భారం**ఎస్ఐఆర్ ప్రక్రియలో అత్యంత ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశం ఉన్నది సామాన్య ప్రజలే. రోజువారీ కూలీ పనులు చేసుకునే కార్మికులు ఒకరోజు పని మానేసి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తే వారి కుటుంబాల జీవనోపాధిపై ప్రభావం పడుతుంది. వలస కార్మికులు తరచూ నివాస ప్రాంతాలు మారుస్తుంటారు. మహిళలకు వివాహం తర్వాత చిరునామా మారడం సాధారణం. వృద్ధుల వద్ద పాత పత్రాలు అందుబాటులో లేకపోవచ్చు. దివ్యాంగులు, నిరుపేదలు కార్యాలయాలకు వెళ్లడం కూడా కష్టంగా ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు సహాయక కేంద్రాలు ఏర్పాటు చేసి, ఇంటి వద్దే సేవలు అందించే విధానాన్ని బలోపేతం చేయాలి. ప్రజలను ఇబ్బందులకు గురిచేయకుండా సులభతరమైన ధ్రువీకరణ పద్ధతులు అమలు చేయాలి.**రాజకీయ వివాదంగా మారకూడదు**ఎస్ఐఆర్‌పై రాజకీయ పార్టీలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఈ అంశం రాజకీయ వివాదంగా మారుతోంది. కొందరు నేతలు ఈ ప్రక్రియ ప్రజాస్వామ్యానికి ముప్పు కలిగిస్తోందని విమర్శిస్తుండగా, మరోవైపు ఓటర్ల జాబితాల ప్రక్షాళన అవసరమని వాదనలు వినిపిస్తున్నాయి. అయితే ఈ అంశాన్ని కేవలం రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకోవడం సరికాదు. ఎన్నికల జాబితాల ప్రక్షాళన అవసరమే అయినప్పటికీ, దాని పేరుతో ఏ ఒక్క అర్హుడి ఓటు హక్కు తొలగిపోకూడదు. ఎన్నికల సంఘం తన నిర్ణయాలను ప్రజలకు స్పష్టంగా వివరించి అనుమానాలను నివృత్తి చేయాలి.**ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే పునాది**భారత రాజ్యాంగం ప్రతి అర్హ పౌరుడికి ఓటు హక్కును కల్పించింది. కులం, మతం, భాష, ప్రాంతం, ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా ప్రతి ఓటుకు సమాన విలువ ఉంటుంది. ఓటు ద్వారా ప్రజలు ప్రభుత్వాలను ఎన్నుకోవడమే కాకుండా పాలకుల పనితీరుపై తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తారు. అలాంటి హక్కు విషయంలో నిర్లక్ష్యం జరిగితే ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు నమ్మకం తగ్గుతుంది. ఎన్నికల ప్రక్రియపై విశ్వాసం దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంతో పాటు ప్రభుత్వాలపైనా ఉంది.**పారదర్శకతతోనే ప్రజల్లో విశ్వాసం**ఎస్ఐఆర్ ప్రక్రియపై నెలకొన్న అనుమానాలను తొలగించేందుకు ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలి. ఓటర్లకు స్పష్టమైన మార్గదర్శకాలు అందించాలి. పేర్లు తొలగించడానికి అనుసరించే ప్రమాణాలను బహిరంగంగా ప్రకటించాలి. తొలగించిన పేర్ల వివరాలు, వాటికి గల కారణాలను సంబంధిత ఓటర్లకు తెలియజేయాలి. ఫిర్యాదులు, అభ్యంతరాల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి. రాజకీయ పార్టీలు, పౌరసంఘాలు, ప్రజాసంఘాలతో చర్చించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి.

(మొదటి పేజీ తరువాయి)

## బీజేపీ పాలిత గుజరాత్‌లో...

మైనార్టీలకు అన్ని రకాలుగా అండగా ఉంటోంది. తొలి ప్రధాని నెహ్రూ ఎడ్యుకేషన్, ఇరిగేషన్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. నెహ్రూ మౌలానా అబ్దుల్ కలాం అజాద్‌ను విద్యాశాఖ మంత్రిగా చేశారు. ఆనాడు నెహ్రూ వేసిన పునాదుల వల్లే ఎడ్యుకేషన్, ఇరిగేషన్‌లో వృద్ధి సాధించాం. దేశవ్యాప్తంగా యూనివర్సిటీలతోపాటు ఐఐటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రసిద్ధిగాంచిన వర్సిటీలు, ఐఐటీలను ఏర్పాటు చేసిందెవరో యువత గుర్తు చేసుకోవాలి. ఆనాడు పడిన పునాదుల వల్లే నేడు భారతీయులు ప్రపంచ ప్రఖ్యాత సంస్థలకు సీఈవోలు అయ్యారు. ఇప్పుడు కంపెనీలకు అవసరమైన నైపుణ్యాలు యువతలో పెరగాలి. మన యువతలో స్కిల్స్ పెంచేందుకే ఐటీఐలను ఏటీసీలుగా మార్చాం. మరిన్ని వసతులతో స్కిల్ యూనివర్సిటీ కూడా నిర్మిస్తున్నాం. ఏఐ వల్ల వైట్ కాలర్ జాబ్ అవకాశాలు ప్రమాదంలో పడ్డాయి" – రేవంత్ రెడ్డి, తెలంగాణ సీఎంబీజేపీ రాజకీయం చేస్తోందికాంగ్రెస్, బీజేపీ ఒక్కటేనని బీఆర్ఎస్ ఆరోపిస్తోందన్న రేవంత్ రెడ్డి, ప్రధాని మోదీని ఓడించి గద్దె దించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. ఢిల్లీకి వెళ్లి మోదీ ఎదుట సాగిలపడిందో ఎవరో అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. కొందరు నేతలు మైనార్టీల ముందు ఒకలా ఢిల్లీకి వెళ్లాక మరోలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మోదీ ముందు తలవంచే పార్టీలకు కాంగ్రెస్ భిన్నంగా ఉంటుందని స్పష్టం చేశారు. మైనార్టీ విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్‌లపైనా బీజేపీ రాజకీయం చేస్తోందని విమర్శించారు.నైట్ ఎకానమీ పెరుగుతుందిమైనార్టీ విద్యార్థులను కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివిధాలా ప్రోత్సహిస్తోందని, క్రికెట్‌లో రాణించిన సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం ఇచ్చి గౌరవించామన్నారు. షబ్బీర్, అజారుద్దీన్, ఫిరోజ్‌ఖాన్‌కు టికెట్లు ఇచ్చామని, వాళ్లు గెలవకపోయినా, ఇచ్చిన మాట ప్రకారం అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చామని గుర్తు చేశారు. మీరాలం చెరువుపై రూ.600 కోట్లతో కేబుల్ బ్రిడ్జిని నిర్మిస్తున్నామని, మీరాలం చెరువును అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. మూసీలో ఆక్రమణలు తొలగించి అభివృద్ధి చేస్తున్నామని, మూసీ సుందరీకరణ పూర్తయితే మూసీ, పాతబస్తీని చూసేందుకు ఎక్కడెక్కడి నుంచో వస్తారని వెల్లడించారు. మూసీ సుందరీకరణ పూర్తైతే హైదరాబాద్‌లో నైట్ ఎకానమీ పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## తెలంగాణ బిడ్డలు అగ్ర దేశాలతో పోటీపడేలా

విక్రమార్క స్పష్టం చేశారు. హనుమకొండ జిల్లా కాజీపేటలోని విద్యానగర్‌లో నూతన 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' భవన నిర్మాణానికి ఆయన ఈరోజు శంకుస్థాపన చేశారు. స్థానిక బీసీ వెల్ఫేర్ బాలుర వసతిగృహం ప్రాంగణంలో సుమారు రూ.10 కోట్ల నుంచి రూ.11 కోట్ల అంచనా వ్యయంతో ఈ పాఠశాల భవనాన్ని నిర్మించనున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్', 'తెలంగాణ పబ్లిక్ స్కూల్స్' ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ప్రపంచంలోని పది అగ్రదేశాలతో తెలంగాణ విద్యార్థులు పోటీపడేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యావ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తూ పటిష్ఠపరుస్తున్నారని పేర్కొన్నారు.కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగానే సెమీ రెసిడెన్షియల్ విధానంలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను అందుబాటులోకి తెస్తున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు. ఈ పాఠశాలల్లో ప్రీ–ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు డిజిటల్ బోధన అందించడంతో పాటు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రవాణా సదుపాయాలు కల్పిస్తామన్నారు. మరోవైపు, ఉపముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో హనుమకొండలో ముందస్తు చర్యగా మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్‌తో సహా పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు గృహనిర్బంధంలో ఉంచారు.

## ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌పై

నిర్వహించారు. డిసెంబర్ 11 నుంచి 22 వరకు జరిగే ఈ గేమ్స్‌కు దాదాపు 7 వేల మంది క్రీడాకారులు హాజరవుతారని వెల్లడించారు.క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.120 కోట్లు కేటాయించినట్లు తెలంగాణ సీఎస్ సంజయ్ జాజు వివరించారు. ఇప్పటికే 11 స్టేడియాలు సిద్ధం చేశామని తెలిపారు. మరో 5 స్టేడియాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. ప్రతి క్రీడా వేదికకు అడిషనల్ కలెక్టర్ స్థాయి అధికారిని ఇన్‌ఛార్జ్‌గా నియమిస్తున్నట్లు ప్రకటించారు. అలాగే ప్రతి క్రీడా వేదిక వద్ద ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.
తాగునీరు, పారిశుద్ధ్యం, టాయిలెట్ల పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలని అధికారులకు సీఎస్ సంజయ్ జాజు స్పష్టం చేశారు. హైదరాబాద్‌తో పాటు మరో 5 జిల్లాలు.. హన్మకొండ, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్‌లో ఈ ఖేలో ఇండియా పోటీలు నిర్వహిస్తున్నామని సీఎస్ సంజయ్ జాజు తెలిపారు.

## ఆటో, ఈవీ రంగాల్లో పెట్టుబడులే

పారిశ్రామికవేత్తలు, అగ్రశ్రేణి కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆటోమొబైల్ తయారీ, ఎలక్ట్రిక్ వాహనాలు, ఈవీ ఛార్జింగ్ సదుపాయాలు, బ్యాటరీ టెక్నాలజీ, క్లీన్ మొబిలిటీ వంటి రంగాల్లో పెట్టుబడి అవకాశాలపై ప్రధానంగా చర్చించారు. కొత్త యూనిట్ల ఏర్పాటు, ఇప్పటికే ఉన్న పరిశ్రమల విస్తరణ, విధానపరమైన అవసరాలపై పరిశ్రమ వర్గాల నుంచి మంత్రి సూచనలు కోరారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఈ రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించేందుకు గ్లోబల్ సమ్మిట్‌కు సన్నాహాల్లో భాగంగానే ఈ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశంలోనే ఆటోమొబైల్, ఈవీ పెట్టుబడులకు తెలంగాణను అగ్రగామి గమ్యస్థానాల్లో ఒకటిగా నిలపడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. సమ్మిట్‌లో ఈ రంగాలపై ప్రత్యేక సెషన్ నిర్వహించేందుకు అవసరమైన కీలక అంశాలను కూడా ఈ సమావేశంలో గుర్తించారు.

## మహేశ్ గౌడ్‌తో ఎలాంటి గ్యాప్ లేదు..

సమస్య తలెత్తడం వల్లే ప్రస్తుతానికి ఆ జాబితాను ఆపాల్సి వచ్చిందని, అంతేకానీ కమిటీని పూర్తిగా రద్దు చేయలేదని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జాబితాలో మరికొన్ని పేర్లను చేర్చి, మరింత సమగ్రమైన కొత్త జాబితాను త్వరలోనే అధికారికంగా విడుదల చేస్తామని ఆయన తెలిపారు.

### 'డబ్బులకు ఆశపడకుండా ఓటేయండి'

దేశ వ్యాప్తంగా 8 మంది యువ ఎంపీలు ఉంటే ఒక్కరే పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ లేనివారు ఉన్నారని చెప్పారు. తెలంగాణ ప్రజలు తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ రూ.200 కోట్లు ఖర్చు చేసి ఈ ఎన్నికల్లో గెలవాలని చూస్తోందని ఆరోపించారు. యువత డబ్బులకు అమ్ముడు పోకుండా ఓట్లు వేయాలని సూచించారు.77 నియోజకవర్గాల్లో ఈ ఎన్నికలు జరుగుతున్నాయని.. నేటి నుంచి అధికారికంగా ప్రచారాన్ని ప్రారంభించినట్లు కవిత వెల్లడించారు. టీఆర్ఎస్ అభ్యర్థులకు వీర తిలకం దిద్ది యుద్ధరంగంలో దింపుతున్నామని చెప్పారు. కలిసి వచ్చే పార్టీలతో ఎన్నికల్లో ముందుకు వెళ్తామని వెల్లడించారు. టీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల సంఘం అధికారిక గుర్తింపు ఉందన్నారు. కొన్ని అభ్యంతరాలు వచ్చాయని.. వాటికి సంబంధించిన సమస్యలు త్వరలో పరిష్కారమవుతాయని కవిత పేర్కొన్నారు.

## తెలంగాణలో వచ్చే ఏడాది నుంచే

ప్రభుత్వ మొదటి ప్రాధాన్యమని చెప్పుకొచ్చారు.
ఏ ఒక్క విద్యార్థికి నష్టం జరగకుండా ఉండాలన్నదే ప్రభుత్వ ఆలోచన అని సీఎం అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 10o2 విధానం అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. 12వ తరగతి నుంచి నైపుణ్యంపై దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. 9 నుంచి 12వ తరగతి వరకు ఉన్నత విద్యగా పరిగణించి ప్రత్యేక విద్యను అందించాలని ఆదేశించారు.తెలంగాణ విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిందే అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ సంకల్పమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశానికి ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## హైదరాబాద్‌కు పూర్వవైభవం..

చేయనున్నాం. ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు కూకట్‌పల్లి నల్లచెరువు, బతుకమ్మకుంట, బమ్–రుక్న్–ఉద్–దౌలా చెరువులను అభివృద్ధి చేసి ప్రారంభించగా, తమ్మిడికుంట నాలుగో చెరువుగా నిలవనుంది. అతి కొద్ది రోజుల్లోనే పునరుద్ధరణ పనులు పూర్తికానున్న మరిన్ని చెరువులను కూడా ప్రారంభిస్తాం' అంటూ ఎక్స్‌లో రేవంత్ రెడ్డి పోస్ట్ చేశారు.
ఒకప్పుడు ఆక్రమణలు, చెత్తాచెదారంతో నిండిపోయిన తమ్మిడికుంట చెరువు పునరుద్ధరణ బాధ్యతలను హైడ్రా చేపట్టింది. చెరువులోని వ్యర్థాలను తొలగించడంతో పాటు లోతును కూడా పెంచారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, చిన్నారుల కోసం ప్లే ఏరియా, ల్యాండ్ స్కేపింగ్ వంటివి ఏర్పాటు చేశారు. చెరువు అభివృద్ధికి ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున తన వంతు సహాయం అందించిన విషయం తెలిసిందే. కొత్త కళను సంతరించుకున్న తమ్మిడికుంట చెరువును ఈరోజు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనుండగా.. అక్కినేని నాగార్జున గౌరవ అతిథిగా హాజరుకానున్నారు

## ఎత్తిపోతల పునరుద్ధరణకు

రాష్ట్రవ్యాప్తంగా మరమ్మతుల దశలో ఉన్న 789 ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణకు రూ.632.07 కోట్లు అవసరమవుతాయని అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు. ఈ పనులు పూర్తి చేయడం ద్వారా సుమారు 7.49 లక్షల ఎకరాల ఆయకట్టుకు స్థిరంగా సాగునీరు అందించవచ్చని వివరించారు. దీనిపై స్పందించిన సీఎం, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను అంచనా వేసి, వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. వచ్చే జూన్ నాటికి ఈ పథకాలన్నీ వినియోగంలోకి రావాలని గడువు విధించారు. ఈ పథకాల పర్యవేక్షణ, నిర్వహణ బాధ్యతలను 'జలహారతి కార్పొరేషన్' ద్వారా చేపట్టాలని, ఇందుకోసం ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైతే ప్రతి జిల్లాకు ఒక చీఫ్ ఇంజినీర్ లేదా సూపరింటెండింగ్ ఇంజినీర్‌ను నియమించి పర్యవేక్షణను పటిష్టం చేయాలని తెలిపారు.
ఇరిగేషన్ భూముల్లో 903 మెగావాట్ల సౌర విద్యుత్
సమీక్షలో భాగంగా జలవనరుల శాఖ పరిధిలోని భూముల్లో సౌర విద్యుత్ ఉత్పత్తి అవకాశాలపై కూడా చర్చించారు. జలవనరుల శాఖ, ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం 4,171 ఎకరాల భూమిలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం ద్వారా 903.1 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చని అధికారులు సీఎంకు వివరించారు. కేవలం భూములే కాకుండా కాలువలపై కూడా సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. సాగు సీజన్‌లో ఎత్తిపోతల పథకాలకు నిరంతరాయంగా విద్యుత్ అందించి, మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించడం ద్వారా ఆదాయం పొందే మార్గాలను అన్వేషించాలని తెలిపారు.
వాటర్ రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటుపై అధ్యయనం
విద్యుత్ రంగానికి ఉన్నట్లుగానే జలవనరుల శాఖకు కూడా 'వాటర్ రెగ్యులేటరీ కమిషన్' ఏర్పాటు చేసే అంశాన్ని అధ్యయనం చేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. పోర్టులు, విద్యుత్ రంగాల తరహాలోనే సాగునీటి రంగంలోనూ ఒక నియంత్రణ వ్యవస్థ అవసరమని అభిప్రాయపడ్డారు. రవాణా, పరిశ్రమలు, వ్యవసాయం వంటి వివిధ రంగాలకు నీటి కేటాయింపులపై ఈ కమిషన్ నిర్ణయాలు తీసుకునేలా వ్యవస్థను తీర్చిదిద్దవచ్చన్నారు.
ప్రాజెక్టులకు నిధుల కొరత లేదు
ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా గుర్తించిన 36 సాగునీటి ప్రాజెక్టులను రాబోయే రెండున్నరేళ్లలో పూర్తి చేయాలని సీఎం లక్ష్యం నిర్దేశించారు. ఈ ప్రాజెక్టులకు నిధుల కొరత రానివ్వబోమని హామీ ఇచ్చారు. నిర్దేశిత గడువులోగా పనులన్నీ పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

## సోనియా గాంధీ ఆత్మకథను

టి. జగ్గారెడ్డి వెల్లడించారు. అందుకు నగదు సిద్ధం చేసుకోవాలని పార్టీ నేతలు, కార్యకర్తలకు స్పష్టం చేశారు. బుధవారం సంగారెడ్డిలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు సోనియాగాంధీ జీవిత చరిత్రని సినిమాగా చూపించాలని పేర్కొన్నారు.ఇందిరాగాంధీ కోడలిగా, రాజీవ్ గాంధీ భార్యగా, రాహుల్, ప్రియాంక గాంధీలకు తల్లిగా ఆమె జీవితాన్ని సినిమాలో చూపిస్తానని జగ్గారెడ్డి తెలిపారు. సోనియాగాంధీది ఓ విజయవంతమైన రాజకీయ జీవితమని ఆయన అభివర్ణించారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా ఈ సినిమా షూటింగ్ ప్రారంభిస్తానని ప్రకటించారు. ఈ సినిమాకి సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలే ప్రొడ్యూసర్లని చెప్పారు. ఈ సినిమా కోసం ఓ కమిటీ వేసి.. ప్రక్రియను ప్రారంభిస్తానని పేర్కొన్నారు.దేశంలో సోనియాగాంధీకి ప్రత్యేక గుర్తింపు ఉందని జగ్గారెడ్డి తెలిపారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీలు దేశం కోసం చేసిన ప్రాణత్యాగాలను దగ్గరుండి చూశారని వివరించారు. సముద్రం ఎంత లోతో.. అంతటి రాజకీయ వ్యవస్థతో కాంగ్రెస్ పార్టీ కూడుకుని ఉందని చెప్పారు. సోనియాగాంధీకి ప్రధాని కుర్చీపై వ్యామోహం లేదని అన్నారు. భర్త రాజీవ్ గాంధీ మరణించిన తర్వాత ప్రధాని అయ్యే అవకాశం ఉన్న పీవీ నరసింహారావును ఆ పదవికి సోనియా గాంధీ ఎంపిక చేశారని గుర్తు చేశారు.యూపీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రధానిగా సోనియా గాంధీ ఉండాలని అందరూ కోరారని జగ్గారెడ్డి తెలిపారు. కానీ ఆమె మాత్రం డాక్టర్ మన్మోహన్ సింగ్‌ని ప్రధాన మంత్రిని చేశారని చెప్పారు. ప్రధాని అయ్యే అవకాశం ఉన్న సోనియా గాంధీ వదులుకున్నారని.. అది ఓ చరిత్ర అని పేర్కొన్నారు. రాహుల్ ప్రధాని కావాలనేది సోనియా గాంధీ కోరిక అని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి అన్నారు.

## ఆంధ్రాకు..

బీజేపీ ఎందుకు ర్యాలీలు చేస్తుంది..
రాష్ట్రంలోని బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో పైసా ప్రయోజనం లేదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి నిధుల తీసుకురావడంలో వీరంతా ఘోరంగా విఫలమయ్యారని మండిపడ్డారు. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ దిగిపోవాలని దేశమంతా ఆందోళనలు చేస్తుంటే.. బీజేపీ ఎందుకు ర్యాలీలు నిర్వహిస్తోందని ప్రశ్నించారు. బీజేపీ హడావుడి చేస్తుందంటే అనుమానం కలుగుతుందని అన్నారు. కాంగ్రెస్ – బీజేపీ దొందు దొందేనని అన్నారు.
60 ఏళ్ల కరెంట్ కష్టాలు తీర్చిన కేసీఆర్: కేటీఆర్
కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్ సస్యశ్యామలం చేశారని గుర్తు చేశారు. మిషన్ కాకతీయ కారణంగా.. మండు టెండల్లోనూ చెరువుల్లో నీళ్లు పొంగిపోర్లాయని వివరించారు. మిషన్ భగీరథతో తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారని పేర్కొన్నారు. విద్యుత్ సంక్షోభం నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని గట్టెక్కించారని తెలిపారు. 60 ఏళ్ల కరెంట్ కష్టాలను కేసీఆర్ తీర్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు.

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD తెలుగు దిన పత్రిక RNI No: APTEL/2012/45237



# బాపూజీ నగర్‌లో రూ.49.8 లక్షలతో సిమెంటు రోడ్ల నిర్మాణం

➔ రోడ్ల నిర్మాణ పనులను కాలనీవాసులతో కలిసి పరిశీలించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్



నాచారం, నవంబర్ 11 ( నమస్తే హైదరాబాద్):ఉప్పల్ నియోజకవర్గం హెచ్ఎంటీ నగర్ డివిజన్ పరిధిలోని బాపూజీ నగర్ కాలనీ రోడ్ నంబర్ 1, 2లలో రూ.49.8 లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టిన సిమెంటు రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులను బుధవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాయిజెన్ శేఖర్ కాలనీవాసులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి, రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కాలనీవాసులకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.నూతన సిమెంటు రోడ్ల నిర్మాణంతో కాలనీలో రాకపోకలకు ఇబ్బందులు తొలగి మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయని కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పనుల పర్యవేక్షణకు వచ్చిన సాయిజెన్ శేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బాపూజీ నగర్, సరస్వతి నగర్ కాలనీ అధ్యక్షులు వనం జయరాజ్, ప్రధాన కార్యదర్శి నరసింగరావు, యాదగిరిరెడ్డి, బాల్‌రెడ్డి, ఆంజనేయులు, మక్బూల్, కట్ట బుచ్చన్న గౌడ్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గంలో మంచినీటి, డ్రైనేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

➔ వాటర్ వర్క్స్ ఎండీ అశోక్‌రెడ్డిని కోరిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి



ఉప్పల్, నవంబర్ 11 ( నమస్తే హైదరాబాద్):ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో నెలకొన్న మంచినీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి అధికారులను కోరారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డిని కలిసి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సరఫరా, మురుగునీటి సమస్యలను వివరించారు.నియోజకవర్గంలోని పలు కాలనీలలో సక్రమంగా మంచినీటి సరఫరా జరగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మరోవైపు డ్రైనేజీ వ్యవస్థలో తలెత్తుతున్న సమస్యలతో స్థానికులు అసౌకర్యానికి గురవుతున్నారని ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల దైనందిన అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా తరచూ తాగునీటి, డ్రైనేజీ సమస్యలు తలెత్తుతున్న ప్రాంతాలను గుర్తించి, సమస్యలు పునరావృతం కాకుండా అవసరమైన చోట్ల నూతన పైపులైన్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. అదేవిధంగా వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి మంచినీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థలను మరింత మెరుగుపరచాలని కోరారు. ప్రజలకు మౌలిక సదుపాయాల పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యలను పరిష్కరించాలని మందుముల పరమేశ్వర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ అధ్యక్షుడు పెద్ది రాజు సందీప్ కుమార్‌తో పాటు మహమ్మద్ రఫిక్, జలీల్ పాషా, భాస్కర్, గంగాపుత్ర, షాగా శ్రీధర్, జంగయ్య, మతీన్, యాదగిరిరెడ్డి, రామబ్రహ్మం, జంగారెడ్డి, రాహుల్, చెంచుల్, వెంకటేశ్వరరావు, జ్ఞానేశ్వర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలానా ఆజాద్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

➔ మైనారిటీల సంక్షేమం మాటల్లో కాదు.. ఆచరణలో కనిపించాలి.. పలువురు వక్తల సూచన..

➔ సిద్దిపేటలో ఘనంగా మైనారిటీస్ సంక్షేమ దినోత్సవ వేడుకలు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 11 (నమస్తే హైదరాబాద్):భారత స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప విద్యావేత్త, దేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతిని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మైనారిటీస్ సంక్షేమ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె లక్ష్మీకిరణ్, జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారిణి డి నాగరాజమ్మ, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి సయ్యద్ రఫీక్, గౌస్ పాషా, జగదీశ్వర్ రెడ్డి, విజిలెన్స్ అధికారులు, ముస్లిం, క్రైస్తవ మైనారిటీ సంఘాల ప్రతినిధులు, పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ పోషించిన కీలక పాత్రను, విద్యా రంగ అభివృద్ధికి ఆయన చేసిన విశేష కృషిని కొనియాడారు. జాతీయ సమైక్యత, మత సామరస్యం, సమానత్వం కోసం ఆయన జీవితాంతం కృషి చేశారని గుర్తుచేశారు. విద్య ద్వారానే సమాజంలో అభివృద్ధి, సమాన అవకాశాలు సాధ్యమవు తాయని విశ్వసించిన ఆయన ఆశయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

● పాఠ్యపుస్తకాల్లో ఆజాద్ చరిత్రను తిరిగి చేర్చాలి..

**ఫక్రుద్దీన్**

మేవా అధ్యక్షుడు ఫక్రుద్దీన్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్‌ను కేవలం మైనారిటీ నాయకుడిగా మాత్రమే చూడకూడదని, ఆయన దేశం గర్వించదగిన స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప విద్యావేత్త అని పేర్కొన్నారు. గతంలో పాఠశాల పాఠ్యపుస్తకాల్లో ఆయన జీవిత చరిత్ర, సేవలకు సంబంధించిన పాఠాలు, పద్యాలు ఉండేవని, ప్రస్తుతం వాటిని తొలగించడం బాధాకరమన్నారు. ఆజాద్ జీవిత చరిత్రను తిరిగి పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో ఆయనపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు స్వాతంత్ర్య పోరాట చరిత్ర, ఆయన విద్యా సేవల గురించి అవగాహన కల్పించాలని కోరారు.

● మైనారిటీస్ సంక్షేమ దినోత్సవానికి విస్తృత ప్రచారం కల్పించాలి.. ఎజాజ్

ఎజాజ్ మాట్లాడుతూ మైనారిటీస్ సంక్షేమ దినోత్సవం నిర్వహిస్తున్నప్పటికీ, ఆ విషయాన్ని ప్రజలకు తెలియజేసేలా కనీసం బ్యానర్లు కూడా ఏర్పాటు చేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. మౌలానా ఆజాద్ జయంతి వేడుకలను కేవలం సమావేశ మందిరానికే, కొద్దిమంది హాజరుకే పరిమితం చేయకుండా వివిధ పాఠశాలల విద్యార్థులను భాగస్వాములను చేసి పెద్ద ఎత్తున బహిరంగంగా నిర్వహించాలని సూచించారు. విద్యా రంగానికి విశేష సేవలందించిన పండితులు, విద్యావేత్తలను గుర్తించి సన్మానించాలని కోరారు. మైనారిటీస్ సంక్షేమ దినోత్సవం నిర్వహించడంతోనే బాధ్యత ముగిసిపోదని, మైనారిటీలకు అందాల్సిన సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సహాయ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలయ్యేలా అధికారులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

● అతిథులకు సమయం కేటాయించకపోవడం విచారకరం.. ఎజాజ్ అహ్మద్

ప్రముఖ వార్తా వ్యాఖ్యాత ఎజాజ్ అహ్మద్ మాట్లాడుతూ ఇలాంటి ప్రాముఖ్యత కలిగిన కార్యక్రమానికి హాజరైన అదనపు కలెక్టర్ ఇతర అతిథులతో, ప్రతినిధులతో మాట్లాడేందుకు తగిన సమయం కేటాయించ కుండా వెళ్లిపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవిత చరిత్ర, దేశానికి ఆయన చేసిన సేవలు ప్రతి ఒక్కరికీ తెలిసేలా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. నేటి విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు విద్యతో పాటు విలువలు, జాతీయ సమైక్యత, మానవత్వం వంటి అంశాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పాండు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ విద్య అందాలనే ఆశయంతో కృషి చేసిన దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటాన్ని ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయాలని కోరారు. ఆయన జయంతి వేడుకలను ప్రతి సంవత్సరం నామమాత్రంగా నిర్వహించకుండా, ప్రజల్లో ఆయన పట్ల గౌరవం, అభిమానాన్ని పెంపొందించేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మొత్తంగా మౌలానా ఆజాద్ జయంతి వేడుకలు కేవలం నివాళులకే పరిమితం కాకుండా, ఆయన ఆశయాలకు అనుగుణంగా విద్యా అభివృద్ధి, మైనారిటీల సంక్షేమం, మత సామరస్యం, సమాన అవకాశాల కల్పనకు కార్యాచరణ రూపొందించాలని పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, భవిష్యత్ తరాలకు ఆజాద్ జీవిత చరిత్రను పరిచయం చేయాలని కోరారు.

# వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కంది శ్రవణ్ కుమార్ రెడ్డి

➔ యూత్ కాంగ్రెస్ నాయకుడు భూక్య వినోద్ నాయక్, రేఖల వివాహ వేడుకలో పాల్గొన్న హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు



హబ్సిగూడ, నవంబర్ 11 ( నమస్తే హైదరాబాద్):ఘట్‌కేసర్ మండలం జెషాపూర్‌లోని ఖూచీ= గార్డెన్స్ అండ్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన వివాహ వేడుకకు హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.హబ్సిగూడ స్ట్రీట్ నంబర్ 8కు చెందిన భూక్య ఆనంద్ నాయక్, స్వరూప దంపతుల కుమారుడు, యూత్ కాంగ్రెస్ నాయకుడు భూక్య వినోద్ నాయక్‌కు, భువనగిరికి చెందిన తేజావత్ గమ్మ, గోవింద్ నాయక్ దంపతుల కుమార్తె రేఖతో జరిగిన వివాహ వేడుకలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసు నాయక్, సుమన్ నాయక్ తదితరులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన రాగం నాగేందర్ యాదవ్



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ :శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని బాపునగర్, ప్రశాంతి నగర్ కాలనీలలో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను బుధవారం మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీవాసుల రోడ్ల సమస్యలను పరిష్కరించేందుకు సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని, దాదాపు అన్ని అంతర్గత రోడ్ల పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను త్వరలో దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, డివిజన్‌లో అన్ని కాలనీలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రవీందర్ గౌడ్, రమేష్, శ్రీకాంత్ దేవులపల్లి, జీవన్ ముదిరాజ్, శ్రావణ్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, నాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ : జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో కొత్తగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తొలుత భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.ముఖ్య అతిథి హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయ ఆచార్యులు తాళ్ళ సుమాలిని మాట్లాడుతూ, విద్యార్థులు క్రమ శిక్షణ, పట్టుదలతో చదివి గుణాత్మక విద్యను అభ్యసించాలని, అంత ర్జాలాన్ని పరిమి తంగా వినియోగించు కోవాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను సాధించి దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. పవన్ కుమార్ అధ్యక్షత వహించగా, అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, ఉపాధ్యాయులు రామేశ్వరరెడ్డి, ప్రభాస్ కుమార్, మధు, జాఫర్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలి



➔ వరికి బదులుగా ఆరుతడి పంటల సాగుకు రైతులు మొగ్గు చూపాలి

➔ చెల్లాపూర్ రైతువేదికలో సాగు భూమి సంరక్షణ, ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కార్యక్రమం

దుబ్బాక, / సయ్యద్ జహీర్ / నవంబర్ 11 (నమస్తే హైదరాబాద్):రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ పంట మార్పిడికి ప్రాధాన్యత ఇవ్వాలని వ్యవసాయ అధికారి ప్రవీణ్ సూచించారు. బుధవారం చెల్లాపూర్ రైతువేదికలో సాగు భూమి సంరక్షణ, ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ప్రవీణ్ మాట్లాడుతూ ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. యాసంగి సీజన్‌లో భూగర్భ జలాలు తగ్గడం, విద్యుత్ సమస్యలు, చెరువులు, కాలువల్లో నీటి లభ్యత లేకపోవడం వంటి కారణాలతో వరి సాగుకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. అందువల్ల వరికి ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, పెసర, బొబ్బర్లు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. వరి పొలాల్లో దుక్కి దున్నకుండా జీరో టిల్లేజ్ విధానంలో మొక్కజొన్న సాగు చేసే పద్ధతిని వివరించారు. ఉద్యానశాఖ అధికారి రమేష్ మాట్లాడుతూ ఉద్యాన పంటల సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. ఒక ఎకరం వరి సాగుకు అవసరమయ్యే నీటితో మూడు ఎకరాల వరకు కూరగాయల సాగు చేయవచ్చని వివరించారు. రైతులు పంట మార్పిడిని పాటిస్తూ పండ్ల తోటలు, కూరగాయల తోటల సాగుపై దృష్టి సారించాలని కోరారు. ఎండ తీవ్రత నుంచి ఉద్యాన పంటలను కాపాడుకునే పద్ధతులతో పాటు ఉద్యానశాఖ అందిస్తున్న రాయితీలను వివరించారు. ఆయిల్‌పామ్ సాగుపై మాట్లాడుతూ ఈ పంట సుమారు 30 సంవత్సరాల వరకు దిగుబడినిస్తుందని తెలిపారు. ఉద్యానశాఖ ద్వారా మొక్కలు, బిందు సేద్య పరికరాలను రాయితీపై అందిస్తున్నట్లు చెప్పారు. మొదటి నాలుగు సంవత్సరాల్లో అంతర పంటలు సాగు చేసుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. అంతర పంటల సాగు, ఎరువుల కోసం ఎకరానికి ఏడాదికి రూ.4,200 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం టన్ను ఆయిల్‌పామ్ గెలల ధర రూ.22 వేలుగా ఉందని తెలిపారు. నాలుగో సంవత్సరం తర్వాత ఆయిల్‌పామ్ తోటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సాగు విధానంపై రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ప్రవీణ్, ఉద్యానశాఖ అధికారి రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు అనూష, ఆయిల్‌ఫెడ్ క్షేత్రస్థాయి అధికారిఅరవింద్, ఏఎంసీ డైరెక్టర్ కిషన్ రెడ్డి, మల్లారెడ్డి,
జీవన్ రెడ్డి, నర్సింలు,

# సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు



➔ నాగదేవత ఆలయం నుంచి రింగ్‌రోడ్డు వరకు అభివృద్ధి పనులపై కలెక్టర్, పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలన

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 11 (నమస్తే హైదరాబాద్):ఈనెల 19వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సిద్దిపేటలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తోంది. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికా రులు సమన్వయంతో ముందుకు సాగుతు న్నారు. ఈ నేపథ్యంలో బహిరంగ సభ నిర్వహణ కోసం ఎంపిక చేసిన నాగదేవత ఆలయం నుంచి రింగ్‌రోడ్డు ప్రాంతం వరకు కొనసాగుతున్న పనులను బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి, పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్, ఆర్డీవో సదానందం, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణం పరిసరాల్లో చేపడుతున్న ఏర్పాట్లు, రహదారుల పనులు, ఇతర మౌలిక సదుపాయాల పురోగతిని పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ప్రజలకు, సభకు హాజరయ్యే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టడంపై అధికారులు దృష్టి సారించారు. ప్రభుత్వ కార్యక్రమం విజయవంతం కావడంతో పాటు భద్రత, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజల సౌకర్యాలకు ప్రాధాన్యతనిస్తూ సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. ఈ పరిశీలనలో పోలీస్, రెవెన్యూ శాఖలకు చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237



# రైతుల నుంచి ఖరీఫ్ ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి





➔ ఐకేపీ కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

➔ రైతులకు మద్దతు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం -- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**వేలేరు, నవంబర్,11, నమస్తే హైదరాబాద్:** హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలో వానాకాలం ఖరీఫ్ పంటకు సంబంధించి రైతులకు మద్దతు ధర కల్పించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారానే విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు.ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతుల పొలాల వద్దకే వెళ్లి కొందరు మిల్లర్లు, దళారులు క్వింటాల్ ధాన్యాన్ని రూ.3,300 చొప్పున కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. రైతుల అవసరాలను ఆసరాగా చేసుకొని దళారులు తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసి నిల్వ చేసుకుని, భవిష్యత్తులో అధిక ధరలకు విక్రయించి లాభాలు పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు.వేసవికాలంలో పంటల సాగుకు అనుకూల పరిస్థితులు ఉండకపోవచ్చని, ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఐకేపీ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగకపోతే రైతులు మద్దతు ధర కోల్పోయి ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని స్పష్టం చేశారు. అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలని సూచించారు.

అనంతరం వేలేరు రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో ప్రతి నెలా సుమారు రూ.3 కోట్ల మేర సీఎం సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందుతోందని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వేలేరు సర్పంచ్ బిల్లా యా దగిరి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మురవత్ లక్ష్మణ్ నాయక్, తహశీల్దార్ కోమి, ఏఓ అనిత, ఎంపీడీఓ కిషన్ నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డిపల్లిలో కాంగ్రెస్ వర్గపోరు.. ప్లెక్సీల దహనంతో కలకలం..

➔ సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన ప్లెక్సీలకు నిప్పు.. గౌరారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు..

**గజ్వేల్ , / సయ్యద్ జహీర్ / నవంబర్ 11 (నమస్తే హైదరాబాద్):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండలం మల్లారెడ్డిపల్లిలో కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన ప్లెక్సీలను గుర్తుతెలియని వ్యక్తులు దహనం చేయడంతో రాజకీయ కలకలం రేగింది. గ్రామ సర్పంచ్ భర్త దాసరి యాదగిరి, అతని అనుచరులే కారులో పెట్రోల్ తీసుకొచ్చి ప్లెక్సీలను తగులబెట్టారని సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్




ఉపాధ్యక్షుడు అనిల్ రెడ్డి వర్గీయులు ఆరోపించారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అనుచరులపై ఆరోపణలు చేస్తూ గౌరారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనతో వర్గల్ మండల కాంగ్రెస్‌లో చాలాకాలంగా కొనసాగుతున్న అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తల మధ్య ఇలాంటి గొడవలు చోటుచేసుకోవడం పార్టీకి నష్టం కలిగిస్తుందని పలువురు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ పెద్దలు తక్షణమే స్పందించి విచారణ జరిపించాలని, పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న కార్యకర్తలకు న్యాయం చేయడంతో పాటు పార్టీ ఐక్యతను కాపాడాలని జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అనిల్ రెడ్డి, ఇతర కార్యకర్తలు కోరుతున్నారు. కాగా, ఘటన విషయం తెలుసుకున్న చిటుకుల మహిపాల్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. ప్లెక్సీలను దహనం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా చూస్తానని హామీ ఇచ్చారు. పోలీసుల విచారణలో ఈ ఘటనకు సంబంధించి వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

# గ్రామీణ కళాకారులకు సినిమా రంగంలో అవకాశం కల్పించడమే లక్ష్యం

➔ సిద్దిపేటలో 'టీమ్ ఆఫ్ శివరై' సినిమా కోసం ఆడిషన్స్

➔ 80 మంది కళాకారుల హాజరు

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 11 (నమస్తే హైదరాబాద్):** గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ ఉన్నప్పటికీ సరైన అవకాశాలు లేక మరుగున పడుతున్న కళాకారులను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా సిద్దిపేట జిల్లా ఫిలిం టీవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (ఎస్‌డీఎఫ్‌టీఏఏ) ఆధ్వర్యంలో 'టీమ్ ఆఫ్ శివరై' సినిమా ఆడిషన్స్ బుధవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సినిమా నిర్మాత తేజస్విని మాట్లాడుతూ సిద్దిపేటతో పాటు పరిసర ప్రాంతాల్లోని కళాకారులకు సినిమా రంగంలో అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు. స్థానిక ప్రాంతాల్లోనే సినిమా చిత్రీకరణ చేపడుతూ, ఇక్కడి కళాకారులకు తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం కల్పిస్తామని చెప్పారు. ఎంతోమంది కళాకారులకు తమ నటనా ప్రతిభను ప్రదర్శించుకోవాలనే ఆసక్తి, కలలు ఉన్నప్పటికీ సరైన వేదిక లేక



గ్రామాలకే పరిమితమవు తున్నారని అసోసియేషన్ అధ్యక్షురాలు బండి సుగుణ అన్నారు. అలాంటి ప్రతిభావంతులను గుర్తించి సినిమా రంగానికి పరిచయం చేయాలనే సంకల్పంతో ఈ ఆడిషన్స్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నటుడు గౌటి రాజు, నిర్మాత ఎండీ రహీం, కరటే బాలు, ప్రధాన కార్యదర్శి డాకూరి భాస్కర్ రెడ్డి, కోశాధికారి నెమలి సుభాష్, సంయుక్త కార్యదర్శులు చింతల మోజీ, ఏలుపుల భరత్, రాకేష్ గౌడ్, మహేందర్, ఎండీ సలీం, ఆసంపల్లి మాలతి, శ్వేతారెడ్డితో పాటు సుమారు 80 మంది కళాకారులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి

➔ పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలు వెంటనే చెల్లించాలి

➔ లేకుంటే కుటుంబాలతో కలిసి సీఎం ఇంటి వరకు పాదయాత్ర

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 11 (నమస్తే హైదరాబాద్):** ప్రభుత్వాలు మారుతున్నా ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోయిన రైతుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని పలు ప్రాజెక్టుల భూ నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న తమకు రావాల్సిన నష్టపరిహారం, పునరావాస ప్యాకేజీలను తక్షణమే చెల్లించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ, రంగనాయకసాగర్, అంతగిరి, గౌరవెల్లి ప్రాజెక్టుల భూ నిర్వాసితులు తమ సమస్యలను వెల్లడించారు. 2016లో నిర్వహించిన దీక్ష సందర్భంగా అప్పటి




ప్రతిపక్ష నేతగా ఉన్న ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి తమ సమస్యల పరిష్కారం కోసం డిమాండ్ చేశారని గుర్తుచేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రి హోదాలో ఉన్న ఆయన స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో జీవో నంబర్ 123 ద్వారా తమ భూములను బలవంతంగా సేకరించారని, అయితే ఇప్పటికీ పలువురికి పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందలేదని ఆరోపించారు. ప్రాజెక్టులు పూర్తయి ఏళ్లు గడుస్తున్నా అర్హులైన అనేకమంది నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలు అందకపోవడం దురదృష్టకరమన్నారు. అధికారులకు పలుమార్లు వినతులు సమర్పించినా, న్యాయస్థానాలను ఆశ్రయించినా తమ సమస్యలకు పరిష్కారం లభించడం లేదని వాపోయారు. రాజకీయ పలుకుబడి ఉన్నవారికి భూములు, ఇళ్లు కేటాయిస్తూ, అర్హులైన అసలైన భూ నిర్వాసితులను విస్మరిస్తున్నారని విమర్శించారు. ఈ నెల 19న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిద్దిపేట జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో అంతకంటే ముందే తమకు రావాల్సిన నష్టపరిహారం చెల్లించి, పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే కుటుంబాలతో కలిసి పాదయాత్రగా ముఖ్యమంత్రి నివాసానికి చేరుకుంటామని హెచ్చరించారు. భూములు కోల్పోయిన తమకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో భూ నిర్వాసితులు ఎండీ హయతుద్దీన్, శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, పోచయ్య, ప్రవీణ్, బాబు, ప్రభాకర్, ఎల్లారెడ్డి, ఉమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల విషప్రచారాన్ని ప్రజాక్షేత్రంలో తిప్పికొట్టాలి




➔ ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

➔ ప్రతిపక్షాలకు చోటు లేకుండా చేయాలి

➔ కార్యకర్తలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి దిశానిర్దేశం

**వేలేరు, నవంబర్ 11 (నమస్తే హైదరాబాద్):** హన్మకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని మండల అధ్యక్షుడు మురవత్ లక్ష్మణ్ నాయక్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ గత పది సంవత్సరాల పాలనలో పేదలకు ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కూడా నిర్మించి ఇచ్చిన దాఖలాలు లేవని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రాధాన్యతనిస్తూ పేదల సొంత ఇంటి కలను సాకారం చేసే దిశగా ముందుకు సాగుతోందన్నారు.గత ప్రభుత్వ హయాంలో పేదల ఇళ్ల విషయంలో నిర్లక్ష్యం జరిగిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామగ్రామాన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి చర్యలు చేపడుతుంటే కొందరు కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు జరుగుతున్న మంచిని గుర్తించకుండా ప్రభుత్వంపై అనవసర వ్యాఖ్యలు చేసే వారికి ప్రజాక్షేత్రంలోనే తగిన గుణపాఠం చెప్పాలని కార్యకర్తలకు సూచించారు.

**●కాంగ్రెస్ కార్యకర్తలే పార్టీకి అసలైన బలం**

కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రతి కార్యకర్త ప్రజలతో నిరంతరం మమేకమవుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గ్రామాల్లో పార్టీకి ఉన్న బలాన్ని మరింత పెంచుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని పిలుపునిచ్చారు. కేవలం ఎన్నికల సమయంలోనే కాకుండా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పార్టీ పట్ల విశ్వాసాన్ని పెంపొందించాలన్నారు.

రాబోయే ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేయాలని, ప్రతిపక్షాలకు రాజకీయంగా అవకాశం లేకుండా పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం ఉంటే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశం ద్వారా వేలేరు మండలంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎన్నికల దిశగా కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిల్లా యాదగిరి, వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మురవత్ లక్ష్మణ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం.. రైతు కల్లాల్లో రాజకీయాలు వద్దు..

➔ రైతులకు క్వింటాల్‌కు అదనంగా రూ.20 ఉచితంగా సుతిలి అందజేత

➔ మార్కెట్ కమిటీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్

**చిన్నకోడూరు, / సయ్యద్ జహీర్ / నవంబర్ 11 (నమస్తే హైదరాబాద్):** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తోందని, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు అదనపు ప్రయోజనాలు కల్పిస్తోందని మార్కెట్ కమిటీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్ అన్నారు. క్వింటాల్ ధాన్యానికి అదనంగా రూ.20 చెల్లించడంతో పాటు, ధాన్యం బస్తాలు కుట్టేందుకు అవసరమైన సుతిలిని కూడా ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోందని తెలిపారు. చిన్నకోడూరు మండల పరిధిలోని కమ్మర్లపల్లి, మైలారం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులకు ఎల్‌నినో ప్రభావం, దాని వల్ల వ్యవసాయ రంగంపై పడే ప్రభావాల గురించి అవగాహన కల్పించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు



చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే తమ పంటను విక్రయించుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. ముఖ్యంగా రైతుల కల్లాల్లో రాజకీయాలు చేయవద్దని, కొనుగోలు కేంద్రాలను రాజకీయాలకు వేదికగా మార్చకుండా అన్ని పార్టీల నాయకులు రైతులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు నముండ్ల సరిత హరీష్, రెగుల శ్యామల దేవయ్య, ఉప సర్పంచులు కప్పేరా రాజు రెడ్డి, మమత శ్రీధర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాల్వ జగన్, జక్కుల నాగరాజు, రైతులు ముక్కెర శ్రీనివాస్, ఇస్నిల్ల పరశురాం, నాగపూరి హన్మయ్య, నాయకులు సందబోయిన పరశురాం, నముండ్ల సంజీవ్, వడ్లూరి అశోక్, అరవింద్, అంజనేయులు, వార్డు సభ్యులు పసుపుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం

➔ మైనార్టీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు.. విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల పంపిణీ..

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 11 (నమస్తే హైదరాబాద్):** భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి వేడుకలను సిద్దిపేట పట్టణంలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాల నంబర్-2లో జిల్లా మైనార్టీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా మైనార్టీ కాంగ్రెస్ చైర్మన్ రాషద్ మాట్లాడుతూ దేశంలో విద్యారంగ అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. స్వాతంత్ర్యం అనంతరం తొలి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి, దేశ విద్యావ్యవస్థకు బలమైన పునాదులు వేశారని తెలిపారు. ఐఐటీలు, విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యాసంస్థల అభివృద్ధికి విశేష కృషి చేశారని, విద్యా సంస్కరణలకు ప్రాధాన్యతనిస్తూ భవిష్యత్ తరాలకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేశారని గుర్తుచేశారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ




అధ్యక్షుడిగా కూడా దేశానికి, పార్టీకి విశేష సేవలందించారని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని బాగా చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని, మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని రాషద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అతీఫ్, మాజీ ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు అస్మత్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అబ్దుల్ వహాబ్, మైనార్టీ విభాగం నాయకులు ఫిరోజ్, ఫారూఖ్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237



# జిల్లావ్యాప్తంగా ఒకే రోజు 302 సీసీటీవీ కెమెరాల ప్రారంభం

- 'సిద్దిపేట సురక్ష నేత్ర'తో గ్రామాలకు భద్రతా కవచం
- సైబర్ నేరాలు, ఉద్యోగ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్




**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 11 (నమస్తే హైదరాబాద్):**జిల్లాలో ప్రజల భద్రతను మరింత బలోపేతం చేసేందుకు చేపట్టిన 'సిద్దిపేట సురక్ష నేత్ర' కార్యక్రమంలో భాగంగా బుధవారం ఒకే రోజు జిల్లా వ్యాప్తంగా 302 సీసీటీవీ కెమెరాలను ప్రారంభించారు. వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలు, కాలనీల్లో ఏర్పాటు చేసిన ఈ కెమెరాలను ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారుల సమక్షంలో ప్రారంభించారు. ఇందులో భాగంగా కొండపాక మండలం మర్పడగ గ్రామంలో గ్రామ పంచాయతీ సహకారంతో ఏర్పాటు చేసిన 40 కెమెరాలను, మద్దూరు మండలం బైరాన్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన 30 కెమెరాలను పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సీసీటీవీ కెమెరాలు నేరాల నియంత్రణకు, నేరాలు జరిగినప్పుడు నిందితులను త్వరగా గుర్తించడానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామాల్లో 24 గంటల పాటు నిఘా ఉండటం వల్ల ప్రజలకు అదనపు భద్రత కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లు, వ్యాపార సముదాయాల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు వాటిని క్రమం తప్పకుండా నిర్వహించడం కూడా ముఖ్యమన్నారు. కెమెరాల నిర్వహణ కోసం సంబంధిత సంస్థలతో రెండు నుంచి మూడేళ్ల పాటు సేవా ఒప్పందం చేసుకోవాలని సూచించారు.

ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు ఇప్పిస్తామని, విదేశాలకు పంపిస్తామని డబ్బులు అడిగే దళారులను నమ్మవద్దని హెచ్చరించారు. ఉద్యోగాల పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే వెం టనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు .ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరి వ్యక్తిగత, ఆర్థిక సమాచారం మొబైల్ ఫోన్లలో ఉంటోందని, అందువల్ల బ్యాంకు పిన్ నంబర్లు, పాస్‌వర్డ్‌లను ఫోన్లలో భద్రపరచవద్దని సూచించారు. బ్యాంకు అధికారులు ఎప్పుడూ ఫోన్ చేసి ఓటీపీ, పిన్ నంబర్లు అడగరని తెలిపారు. అపరిచితులు పంపే లింకు లను తెరవవద్దని, సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన గ్రామ పంచాయతీ పాల కవర్గాలు, గ్రామ ప్రజలను పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇతర గ్రామాలు కూడా ఈ గ్రామాలను ఆదర్శంగా తీసుకుని స్వచ్ఛందంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

### పోలీస్ స్టేషన్ల వారీగా కెమెరాల వివరాలు

సిద్దిపేట వన్ టౌన్, హౌసింగ్ బోర్డు కాలనీ.. 6. సిద్దిపేట టూ టౌన్, నెహ్రూ పార్క్.. 24. సిద్దిపేట త్రీ టౌన్, మర్పడగ.. 40, అంకిరెడ్డిపల్లి.. 12. గజ్వేల్ టౌన్, 10. సిద్దిపేట రూరల్, తోర్నాల.. 12. చిన్నకోడూరు, మెట్టుపల్లి.. 10. బెజ్జంకి, గాగిల్లాపూర్..10. దుబ్బాక, అప్పనపల్లి.. 10, పద్మనా భునిపల్లి.. 10, రజాక్కపేట.. 12, బల్వంతాపూర్.. 2. అక్బర్ పేట భూంపల్లి, ఎనగుర్తి.. 12. జగదేవ్‌పూర్, తిగుల్ నర్సాపూర్.. 8. మర్కుక్, కాశిరెడ్డిపల్లి.. 5. గౌరారం, అనంత గిరిపల్లి.. 10. తొగుట, చందాపూర్.. 8. దౌల్తాబాద్, సూంపల్లి.. 6. కుకునూరుపల్లి, వెలికట్ట.. 23. బేగంపేట, నెమ్మార్.. 14. హుస్నాబాద్, రామునపల్లి.. 7. కోహెడ, పోరెడ్డిపల్లి..10. చేర్యాల, దానంపల్లి.. 4, చిట్యాల.. 7. మద్దూరు, బైరాన్‌పల్లి.. 30. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, త్రీ టౌన్ సీఐ లక్ష్మీబాబు, హుస్నాబాద్ ఏసీపీ సదానందం, చేర్యాల సీఐ రమేష్, మద్దూరు ఎస్సై ఆసిఫ్, కొమురవెల్లి ఎస్సై మహేష్, పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తన గోడు వెళ్లబోసుకున్న కాంగ్రెస్ పార్టీ కి చెందిన కార్యకర్త

- రైతుల పాలిట దుర్మార్గంగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి
- కేసీఆర్‌కు పేరు వస్తుందనే కాళేశ్వరం ప్రాజెక్ట్ పక్కన పెట్టి రైతులను ఇబ్బంది పెడుతుంది రేవంత్ రెడ్డి సర్కార్.
- ఖానాపురంలో ఎండిన పంటలను పరిశీలించి రైతుల గోడు విన్న మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు



**మహబూబాబాద్ జిల్లా :తొర్రూరు(నమస్తే హైదరాబాద్) :** తొర్రూరు మండల రైతుల కన్నీళ్లు, ఆవేదన, ఆగ్రహం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగలక తప్పదని మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారు అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతుల కష్టాలను పట్టించుకోకుండా రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తోందని తీవ్రస్థాయిలో విమర్శించారు.బుధవారం తొర్రూరు మండలంలోని ఖానాపురం గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరిశీలించి బాధిత రైతులతో మాట్లాడారు. గ్రామానికి చెందిన రైతులు ఈదునూరి రవీందర్, సోమన్న తమకు ఎదురైన పంట నష్టాన్ని ఆయనకు వివరించారు. ఐదు ఎకరాల్లో మొక్కజొన్న, మరో ఎకరంలో వరి సాగు చేశామని, విత్తనాలు, ఎరువులు, దుక్కులు, కూలీల ఖర్చులతో కలిపి సుమారు రూ.1.20 లక్షల పెట్టుబడి పెట్టామని తెలిపారు. సాగునీరు సరిగా రాక పంటలు ఎండిపోవడంతో పెట్టిన పెట్టుబడి సైతం తిరిగి వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో రైతుల సంక్షేమమే తమ లక్ష్యమని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతులు అప్పులు చేసి పంటలు సాగు ఈ రేవంత్ రెడ్డి తెచ్చిన కరువుతో పంటలు ఎండి రైతులు నష్టపోతున్నారని, అయినా ప్రభుత్వం నుంచి కనీస భరోసా లభించడం లేదన్నారు. రైతులకు పెట్టుబడి సాయం, పంట నష్టపరిహారం అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.రెండు టీఎంసీల నీటిని కాళేశ్వరం నుంచి ఎత్తిపోసేందుకు ఇప్పటికీ అవకాశం ఉన్నప్పటికీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పేరు వస్తుందనే రాజకీయ కక్షతోనే నీటిని ఎత్తిపోయడం లేదని ఆరోపించారు. రైతుల ప్రయోజనాల కంటే రాజకీయాలే ముఖ్యమా అని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నీరు అందుబాటులో ఉన్నా సాగునీరు ఇవ్వకుండా రైతుల పంటలను ఎండబెట్టడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రాజకీయ కక్షలు పక్కనపెట్టి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఎండిపోయిన పంటలకు తక్షణమే నష్టపరిహారం అందించడంతో పాటు సాగు నీరు
అందించాలని డిమాండ్ చేశారు.

# మీడియా మిత్రులకు ,ప్రజలకు ధన్యవాదాలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు







**నమస్తే హైదరాబాద్, నవంబర్ 11(కూకట్ పల్లి):** కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం బుధవారం కేపీహెచ్‌బీ హౌసింగ్ బోర్డు పరిధిలోని రమ్యా గ్రౌండ్స్ వద్ద ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి కేటాయించిన 2.39 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. ఇటీవల మెదల్ జిల్లా కలెక్టర్ మనో చౌదరి ఈ స్థలాన్ని విద్యాశాఖకు బదిలీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ, స్థానిక నాయకులతో కలిసి స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ, ఇది ఏ ఒక్కరి విజయమో కాదు, ప్రజలందరి విజయం అని పేర్కొన్నారు. దాదాపు నాలుగు సంవత్సరాల క్రితమే ఈ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి పునాదులు వేసి పనులు ప్రారంభించామని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హౌసింగ్ బోర్డు స్థలాల పేరుతో ఈ భూమిని విక్రయించేందుకు బోర్డులు ఏర్పాటు చేసి వేలం వేసే ప్రయత్నం చేసిందని పేర్కొన్నారు. ఈ స్థలాన్ని విక్రయించకుండా కాపాడేందుకు ఎన్నో పోరాటాలు చేశామని, ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్‌కు పలుమార్లు వినతిపత్రాలు అందజేశామని గుర్తుచేశారు. ఈ పోరాటంలో ప్రజలు, మీడియా మిత్రులు అందించిన సహకారం ఎంతో కీలకమని, అందరి సమిష్టి కృషి వల్లే నేడు ఈ స్థలం విద్యాశాఖకు బదిలీ అయిందని తెలిపారు. ముఖ్యంగా మీడియా మిత్రులు తమ ప్రసార మాధ్యమాల ద్వారా ఈ సమస్యను ప్రజల ముందుకు తీసుకెళ్లి, ప్రజా ఉద్యమానికి మద్దతుగా నిలిచారని కృతజ్ఞతలు తెలిపారు. ఎట్టకేలకు స్థలం విద్యాశాఖకు బదిలీ కావడంతో ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి మార్గం సుగమమైందని, త్వరలోనే పాఠశాల నిర్మాణం చేపట్టి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా కూకట్‌పల్లి, మూసాపేట ప్రాంతాల్లో మిగిలి ఉన్న ప్రభుత్వ భూములను కూడా విక్రయించకుండా ప్రజా అవసరాలకు వినియోగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఉపయోగపడే విలువైన భూములను విక్రయిస్తే భవిష్యత్తు తరాలకు తీవ్ర నష్టం జరుగుతుందని, వారి అవసరాలకు స్థలాలు లేకుండా పోయి భవిష్యత్తు అంధకారమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విజయం కోసం సహకరించిన కేపీహెచ్‌బీ ప్రజలకు, స్థానిక నాయకులకు, మీడియా మిత్రులకు, స్థలాన్ని విద్యాశాఖకు బదిలీ చేసిన జిల్లా కలెక్టర్ మనో చౌదరికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మరోసారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, పగడాల బాబురావు, కృష్ణారెడ్డి, ప్రభాకర్, రాజేష్ రాయి, గోపి, శివారెడ్డి, ఉపేంద్ర రెడ్డి, వెంకట్ రెడ్డి, వలవల నాయుడు, తిరుపతి, శ్రీనివాస రెడ్డి, తులసిరెడ్డి, నర్సింగ్ రావు, రామకృష్ణ, సాంబశివ రావు, సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ వారు, లతా, పద్మ, బేగం,
వర లక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు
తదితరులు పాల్గొన్నారు.

# గోపాల గోపాల హోటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

**నమస్తే హైదరాబాద్, నవంబర్ 11(కూకట్ పల్లి):** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పాపారాయుడు నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన గోపాల గోపాల హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించబడింది.హోటల్ నిర్వాహకులు డి. భాస్కర రెడ్డి, భాస్కరరావు, విజయ్ ల ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం రిబ్బన్ కట్ చేసి హోటల్‌ను లాంఛనంగా ప్రారంభించారు. హోటల్ నిర్వాహకులు భాస్కర రెడ్డి, భాస్కరరావు, విజయ్ లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావుకి నిర్వాహకులు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, వ్యాపార రంగంలో కొత్తగా అడుగుపెట్టడం అభినందనీయమని పేర్కొంటూ, నూతనంగా హోటల్‌ను ప్రారంభించిన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. హోటల్ నిర్వహణలో నాణ్యమైన ఆహారాన్ని, మంచి రుచిని, పరిశుభ్రమైన వాతావరణాన్ని వినియోగదారులకు అందిస్తూ ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. ఈ హోటల్ వ్యాపారం దినదినాభివృద్ధి చెందుతూ నిర్వాహకులకు మంచి పేరు, ఆర్థిక అభివృద్ధి తీసుకురావాలని, భవిష్యత్తులో మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, పాపారాయుడు నగర్ కాలనీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




# మలబద్ధకం తగ్గేందుకు కివీ పండ్లు తినండి, ఎన్ని తింటే సమస్య తగ్గుతుందంటే



మలబద్ధకం ఈ పేరు వినగానే చాలా ఇబ్బందిగా ఉంటుంది. సమస్యతో బాధపడేవారి పరిస్థితి మరీ దారుణంగా ఉంటుంది. ఉదయాన్నే సుఖ విరోచనం అయితే రోజంతా పనులన్నీ సక్రమంగా హాయిగా చేసుకున్నట్లుగా అనిపిస్తుంది. కానీ, విరోచనం అవ్వకుండా రోజులు గడిచే కొద్దీ ఉంటే మలం గట్టిగా మారి ముక్కడం వంటి సమస్యలతో బాధపడుతుంటాం. దీంతో ఏ పని చేయలేం. మలవిసర్జన సరిగా జరగాలంటే మంచి ఆహారం, నీరు ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఇందులోనూ ఫైబర్ ఫుడ్ మరింత మేలు చేస్తుంది. అందుకే కివీ పండ్లు తినాలని చెబుతున్నాయి అధ్యయనాలు. రీసెంట్‌గా ఫుడ్ న్యూట్రిషన్ అండ్ హెల్త్ జర్నల్‌లో ఓ ఆర్టికల్ పబ్లిష్ అయింది. అందులో కివి పండు మలబద్ధకానికి విరుగుడు అని చెబుతున్నారు. మలబద్ధకంపై పరిశోధనలు జరిపిన శాస్త్రవేత్తలు సమస్య తగ్గేందుకు కివి పండు తీసుకోవడం మంచిదని సూచించారు. ఎందుకంటే కివీ పండులో డైటరీ ఫైబర్, నీరు, సార్బిటాల్, పాలిఫెనాల్స్, ప్రేగుల పనితీరుకి సాయపడే ఇతర బయోయాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయని చెబుతున్నారు. దీనిని తీసుకోవడం వల్ల సమస్య తగ్గుతుందని చెబుతున్నారు. దీనికోసం అసలు ఏ రకం కివి పండు ఎలా తినాలి, ఎంత పరిమాణంలో తీసుకోవాలి. వాటిలోని ఇతర పోషకాలు ఏంటి ఇలాంటి ముఖ్యమైన విషయాలు తెలుసుకోండి.కివీ పండులో పీచుపదార్థం ఎక్కువగా ఉంటుంది. అంతేకాకుండా, విటమిన్ సి, పొటాషియం, ఫొలేట్, విటమిన్ ఇ, పాలీఫెనాల్స్, సేంద్రియ ఆమ్లాలు ఉంటాయి. అంతేకాకుండా, ఇందులో నీటి శాతం కూడా అధికంగానే ఉంటుంది. దీని పోషకాలు పండు రకం, దాని పక్వత, నిల్వ, ప్రాసెసింగ్ బట్టి మారుతుంటాయి.కివి పండులో బల్కింగ్ జెల్ ఫార్మింగ్, ఫెర్మెంటబుల్ ఫైబర్ లక్షణాలు ఉంటాయి. ఇవి జీర్ణ సమస్యల్ని దూరం చేయడానికి హెల్ప్ చేస్తాయి. కణ గోడ పాలిశాకరైడ్స్ మలానికి బరువుని జోడిస్తాయి. పెక్టిక్ పాలిశాకరైడ్స్ నీటిని నిలుపుకుని మల సాంద్రతని కంట్రోల్ చేస్తాయి. అంతేకాకుండా ఒలిగోశాకరైడ్స్, పాలిఫెనాల్, ప్రేగు మైక్రోబయోటా మలాన్ని బయటికి పంపడానికి హెల్ప్ చేస్తాయి.గోల్డ్ కివీ పండ్ల కంటే ఆకుపచ్చని కివీ పండులో ప్రధానంగా సిస్టీన్ ప్రోటీజ్ అయిన ఆక్టినిడిన్, జీర్ణ వ్యవస్థలో ప్రోటీన్ విచ్ఛిన్నతను ఈజీ చేసి జీర్ణాశయాన్ని ఖాళీ చేస్తుంది. వైద్యపరమైన అధ్యయనాల ప్రకారం కివీ పండు మలవిసర్జన సాఫీగా జరిగేలా చూస్తుంది. అంతేకాకుండా ప్రేగుల పనితీరుని పెంచి ముక్కడం వంటి సమస్యల్ని దూరం చేస్తుంది.మలబద్ధకంతో బాధపడుతున్న 184 మందిపై జరిపిన పరిశోధనలో ప్రతిరోజూ రెండు పచ్చి కివీ పండ్లని ఇచ్చారు. పండ్లు తీసుకున్నవారికి మలబద్ధకం సమస్య తగ్గడమే కాకుండా జీర్ణాశయ సౌకర్యం మెరుగ్గా మారింది. ఇక నాలుగు పచ్చి కివీ పండ్లని తిన్న 14 మందికి వీ=× తీయగా అందులో ప్రేగులలో నీరు, పెద్దప్రేగు పరిమాణం పెరిగినట్లుగా గుర్తించారు. సైలియం, డ్రై ప్లమ్ ఫ్రూట్ కూడా సమస్యని తగ్గిస్తాయి. అయితే, సైలియం కడుపు ఉబ్బరం, పొత్తికడుపు ఉబ్బడాన్ని ఎఫెక్ట్ చేస్తుంది. ఇక డ్రైడ్ ప్లమ్ ఫ్రూట్‌లోని పులియబెట్టగల కార్బోహైడ్రేట్స్ కొందరిలో కడుపు ఉబ్బరం, కడుపు అసౌకర్యాన్ని పెంచుతాయి.ప్రస్తుత పరిశోధనలని బట్టి మలబద్ధకంతో బాధపడేవారు ఆకుపచ్చని కివీ పండ్లని తింటే సమస్య తగ్గుతుంది. అయితే, కొంతమందికి ఈ పండ్లు సరిపోకపోవచ్చు. అలాంటివారు ఇతర ఏవైనా సమస్యల్ని గుర్తిస్తే వెంటనే తినడం ఆపేయాలి. డాక్టర్‌ని కలవాలి. అలానే పండ్లని తినే ముందు డాక్టర్ సలహా తీసుకోవడం కూడా ముఖ్యమే.
ప్రస్తుత పరిశోధనలని బట్టి మలబద్ధకంతో బాధపడేవారు ఆకుపచ్చని కివీ పండ్లని తింటే సమస్య తగ్గుతుంది. అయితే, కొంతమందికి ఈ పండ్లు సరిపోకపోవచ్చు. అలాంటివారు ఇతర ఏవైనా సమస్యల్ని గుర్తిస్తే వెంటనే తినడం ఆపేయాలి. డాక్టర్‌ని కలవాలి. అలానే పండ్లని తినే ముందు డాక్టర్ సలహా తీసుకోవడం కూడా ముఖ్యమే.
అంతేకాకుండా సమస్య తగ్గడానికి కేవలం కివీపండ్లపైనే ఆధారపడకుండా మంచి ఆహారం తీసుకోవడం, పంచదార, ఉప్పు ఉండే ఫుడ్స్ తగ్గించడం, ప్యాకేజ్డ్ ఫుడ్స్‌కి దూరంగా ఉండడం, నీరు ఎక్కువగా తీసుకోవడం, కొద్దిపాటి వర్కౌట్, సరైన లైఫ్ లీడ్ చేయడం వంటివన్నీ పాటించాలి. అవి చేస్తూ కివీ పండ్లని తీసుకుంటే అప్పుడు సమస్యని తగ్గించేందుకు హెల్ప్ అవుతుంది. ఏది ఏమైనా మీరు డైట్‌లో ఏమైనా మార్పులు చేయాలనుకుంటే ముందుగా డాక్టర్ సలహా తీసుకోవడం మరువొద్దు.ముఖ్య గమనిక: ఈ కథనంలోని సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. కొన్ని అధ్యయనాలు, కొందరు నిపుణులు పేర్కొన్న అంశాల ఆధారంగా తెలియజేశాము. వీటిని పాటించే ముందు నిపుణుల సలహా తీసుకోండి. అలాగే వీటిని ఎంత వరకు పాటించాలనేది, విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం. సమయం తెలుగు వీటిని ధృవీకరించడం లేదు.

# కరోనా కొత్త వేరియంట్ ప్రమాదమా? ఈ లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయొద్దు!



పలు ఖండాల్లో వేగంగా విస్తరిస్తుండటంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ సహా అంతర్జాతీయ ప్రజారోగ్య నిఘా విభాగాలు దీనిపై ప్రత్యేక నిఘా ఉంచాయి. ఈ కొత్త వేరియంట్‌ను తొలిసారిగా 2026 మే 2న కెనడాలోని అంటారియోలో గుర్తించారు. అతి తక్కువ కాలంలోనే ఇది అమెరికా, స్పెయిన్, ఫ్రాన్స్, సింగపూర్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇజ్రాయెల్ వంటి దేశాలకు వ్యాపించింది. అంతర్జాతీయ ప్రయాణాల కారణంగా ఇది ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తరిస్తోందని నిపుణులు చెబుతున్నారు.పవన్ కళ్యాణ్ తన ఇంటిని పిల్లలకు గిఫ్ట్‌గా ఇచ్చేశారా..?
భార్యాపిల్లల పేరిట ఏమేం ఆస్తులు ఉన్నాయి?టీ కోసం కూడా యూపీఐతోనే చెల్లింపులు.. అయినా సర్కులేషన్‌లో రూ. 43 లక్షల కోట్ల నగదు ఎందుకు?
వైసీపీకి విజయభాస్కర్ రెడ్డి రాజీనామా..
కండువా తీసి పక్కన పెట్టి, విజయసాయి రెడ్డి కొత్త పార్టీలో చేరుతున్నట్లు ప్రకటన
?కారణం: వైరస్ సాధారణంగా కాలక్రమేణా చిన్న చిన్న మార్పులకు (జెనెటిక్ డ్రిఫ్ట్) గురవుతుంది. కానీ 'సాల్టేషన్ వేరియంట్' విషయంలో వైరస్ తన మూల రూపం కంటే భిన్నంగా, ఒకేసారి అనూహ్య స్థాయిలో స్పైక్ ప్రోటీన్‌లో పెద్ద సంఖ్యలో మ్యుటేషన్లను సంతరించుకుంటుంది.ఈ మార్పుల వల్ల ప్రస్తుతం చెలామణిలో ఉన్న ఇతర స్ట్రెయిన్ల కంటే వేగంగా వ్యాపించే గుణాన్ని ఇది కనబరుస్తోందిబారిన పడినప్పుడు కనిపించే లక్షణాలు దాదాపుగా సాధారణ సీజనల్ ఫ్లూ, సాధారణ జలుబు తరహాలోనే ఉంటున్నాయని వైద్య నిపుణులు ధ్రువీకరించారు. దీనికి ప్రత్యేకమైన కొత్త లక్షణాలేవీ ఇప్పటివరకు నమోదు కాలేదు.సాధారణ లక్షణాలు: జ్వరం, దగ్గు, గొంతు నొప్పి, ముక్కు దిబ్బడ లేదా కారడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, తీవ్ర అలసట.ఇతర లక్షణాలు: కొందరిలో రుచి లేదా వాసన కోల్పోవడం, శ్వాస తీసుకోవడంలో అసౌకర్యం, తేలికపాటి కడుపు సమస్యలు (విరేచనాలు, వికారం వంటి గ్యాస్ట్రోఇంటెస్టినల్ సమస్యలు) కనిపిస్తున్నాయి. లక్షణాలతోనే గుర్తించలేం: ఫ్లూ, స్పైన్ ఫ్లూ, సాధారణ జలుబు లక్షణాలు దీనికి సమానంగా ఉండటం వల్ల కేవలం శారీరక లక్షణాలను చూసి ఏ వైరస్ సోకిందో నిర్ధారించలేం. ఖచ్చితమైన నిర్ధారణ కోసం ర్యాపిడ్ యాంటిజెన్ లేదా పరీక్షలు అవసరం. ఇది నిర్దిష్టంగా వేరియంటేనా అని తెలుసుకోవడానికి జీనోమ్ సీక్వెన్సింగ్ మాత్రమే ప్రామాణికం. మానవ శరీర కణాల ఉపరితలంపై ఉండే రిసెప్టార్లకు అతుక్కునే సామర్థ్యం.జీ.2.1 స్పైక్ ప్రోటీన్‌కు ఎక్కువగా ఉన్నట్లు తేలింది. ఈ నిర్మాణ మార్పు కారణంగా వైరస్ మానవ కణాల్లోకి మరింత సులభంగా చొరబడుతుంది. ఇది వేగంగా వ్యాపించడానికి ప్రధాన కారణం.వ్యాధి తీవ్రత తక్కువే: మానవ కణాల్లోకి వేగంగా ప్రవేశిస్తున్నప్పటికీ, ముసుపటి వేరియంట్లతో పోలిస్తే ఇది మరింత తీవ్రమైన అనారోగ్యాన్ని, ఆసుపత్రి చేరికలను లేదా మరణాల్ని పెంచుతున్నట్లు ఎలాంటి ఆధారాలు లభించలేదు.వ్యాక్సిన్ల ప్రభావం: అప్‌డేటెడ్ కొవిడ్-19 వ్యాక్సిన్లు అందించే రోగనిరోధక శక్తిని (యాంటీబాడీలను) ఈ వేరియంట్ న్యూట్రలైజేషన్ చేశాయి.

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237




# సర్వే సమయంలో ఊరెళ్లిన వారి ఓట్ల రద్దు! - డిక్లరేషన్ ఫారంపై సంతకం లేదంటూ లక్షల అర్జీలపై వేటు

**హైదరాబాద్ :**తల్లి మరణించడంతో ఊరికెళ్లిన ఓ కుటుంబంలో 10 ఓట్లు రద్దయ్యాయి. వివాహ వేడుక కోసం బంధువుల గ్రామానికెళ్లిన మరో కుటుంబంలోని అందరి పేర్లను ఓటర్ల జాబితా నుంచి పూర్తిగా తొలగించారు. హైదరాబాద్?లో ఎస్ ఐఆర్ ప్రక్రియలో భాగంగా నిర్ణీత గడువులోపు ఎన్యూమరేషన్ పత్రాలను సమర్పించలేక ఇలా ఓటు హక్కు కోల్పోయిన బాధితులు కోకొల్లలుగా దర్శనమిస్తున్నారు.ఈ లోపాలను సరిదిద్దడం కోసం అధికారులు తిరిగి ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రయత్నిస్తున్నా, డిక్లరేషన్ ఫారానికి సంబంధించిన సమస్యల కారణంగా ఆ ప్రయత్నాలూ ఫలించడం లేదు. 'నేను మొదటిసారి ఓటరుగా నమోదు చేసుకుంటున్నాను' అని డిక్లరేషన్ ఫారంపై సంతకం పెడితే, చట్టప్రకారం తప్పుచేసినట్లే అవుతుందని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో వేలాది ఓటు నమోదు దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నా యి.పలువురు ఓటర్ల తొలగింపు కథనాలివీభోలక్‌పూర్‌లో నివసించే సాయిబాబా కుటుంబంలో ఎస్ఐఆర్?కు ముందు 11 మంది ఓటర్లు ఉండేవి. అయితే ఓటరు సర్వే తర్వాత ఒక్కరి పేరు మాత్రమే జాబితాలో మిగిలింది. అధికారులు ఇచ్చిన ఎన్యూ మరేషన్ పత్రాల్లో వివరాలు రాసి, తిరిగి సమర్పించే సమయానికి సాయిబాబా తల్లి మరణించారు. దీంతో అతని కుటుంబమంతా నగరం నుంచి సిద్దిపేటకు వెళ్లాల్సి వచ్చింది. తిరిగొచ్చేసరికి ఎన్యూమరేషన్ పత్రాలను స్వీకరించే గడువు ముగిసింది. దీంతో ముసాయిదా ఓటర్ల జాబితాలో అతని కుటుంబంలోని ఓట్లన్నీ రద్దయ్యాయి.పాత రామంతాపూర్‌కు చెందిన రాజు, అతని భార్య ఓటర్ సర్వే జరిగే సమయంలో వ్యక్తిగత కారణాలతో తమ



సొంతూరికి వెళ్లారు. తిరిగొచ్చిన తర్వాత ఎన్యూమరేషన్ పత్రాలను ఇచ్చేందుకు వెళ్లగా, గడువు ముగిసిందన్నారు. దీంతో వారిద్దరి ఓట్లు రద్దయ్యాయి.మలక్‌పేటలో నివసించే ఓ ప్రభుత్వ ఉద్యోగి కుటుంబంలో 10 ఓట్లుండగా, పలు కారణాల వల్ల ఎన్యూమరేషన్ పత్రాలు తిరిగివ్వడానికి ఆలస్యమైంది. దీంతో అందరి ఓట్లు రద్దయ్యాయి."నా వయస్సు 70 ఏళ్లు. ఎన్టీఆర్ పార్టీని స్థాపించినప్పటి నుంచి నేను ఓటు వేస్తూనే ఉన్నాను. సర్వే సమయంలో నా ఓటు రద్దయింది. దాన్ని పునరుద్ధరించుకోవ డానికి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాను. ఆధార్ కార్డును కూడా సాక్ష్యంగా అంగీకరించడం లేదు. ఇన్నాళ్లూ ఓటు వేసిన నేను, ఇంకా బతికే ఉన్నా చనిపోయిన వ్యక్తిగా పరిగణిస్తున్నట్లు ఉంది" - షేక్ మహబూబ్, భోలక్‌పూర్‌మేం తప్పు డు ద్రువీకరణ ఎందుకివ్వాలి ఓటరు నమోదు కోసం ఫారం-6లో దరఖాస్తు్దారులు తమ వివరాలు నింపి, ఫొటోను జత చేసి, చివరలో సంతకం చేయాల్సి ఉంటుంది. ఈ ఫారంతో పాటు మరో పత్రంపైనా సంతకం చేయాల్సి ఉంటుంది. ఇందులో తల్లిదండ్రులు లేదా తాత, అమ్మమ్మల ఓట్ల వివరాలు నమోదు చేయాలి. లేదంటే ఎన్నికల సంఘం నిర్దేశించిన 12 రకాల గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి జత చేయాలి. వీటితో పాటు "నేను తొలిసారి ఓటరుగా నమోదు చేసుకుంటున్నాను" అని పేర్కొంటూ చివర్లో డిక్లరేషన్ ఫారంపై సంతకం పెట్టాలి. ఎన్యూమరేషన్ పత్రాలు తిరిగివ్వకపోవ డం, తల్లిదండ్రులు లేదా పూర్వీకుల ఓట్లతో మ్యాపింగ్ చేసుకోకపోవడం లేదా బీఎల్వోల నిర్లక్ష్యం వంటి కారణాలతో ఓటు హక్కు కోల్పోయిన బాధితులు డిక్లరేషన్ ఫారంపై సంతకం చేయడానికి అభ్యంతరం తెలుపుతున్నారు. తమ ఓట్లు రద్దు చేస్తే, తిరిగి నమోదు చేసుకోవడానికి తామెందుకు తప్పుడు ద్రువీకరణ ఇవ్వాలని ప్రశ్నిస్తున్నారు. ఎస్ఐఆర్‌కు ముందు హైదరాబాద్ మహానగర ఓటరు జాబితాలో 1,14,15,542 ఓటర్లుండగా, ముసాయిదా జాబితాలో ఆ సంఖ్య 71,15,441గా నమోదైంది.

# చింత యాదగిరి మనవరాలు సారీ ఫంక్షన్ కు హాజరైన బిఆర్ ఎస్ పార్టీ నాయకులు



**జనగాం జిల్లా దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్ ) :** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ చిం త యాదగిరి వారి పెద్ద కుమారుడు చింత నరేష్ మమత గారాల కూతురు సారీ ఫంక్షన్ కు హాజరై అక్షంతలతో ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు తోటకూరి కిష్టయ్య. జోగు సోమ నరసయ్య. దశరథ. గొడిశాల మల్లేష్. కారు పోతుల బిక్షపతి. కారు పోతుల సారంగం. ఆలకుంట్ల వెంకన్న. కొడిదల ఎల్ల య్య. రెడ్డి రాజుల రమేష్. రెడ్డి రా జుల అబ్బ సాయిలు. బొం దు గల యాకయ్య. ఆ కుల వెం కటయ్య. సత్తయ్య. బిఆ ర్ ఎస్ పార్టీ నా యకులు. కార్య కర్తలు తదితరులు. పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ హౌస్ అరెస్ట్

**హైదరాబాద్ :**తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హనుమకొండ పర్యటన నేపథ్యంలో పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత దాస్యం వినయ్ భాస్కర్‌ను ఈ ఉదయం పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. హనుమకొండ వడ్డేపల్లిలోని ఆయన నివాసానికి చేరుకున్న పోలీసు లు, ఆయన బయటకు రాకుండా నిర్బంధించారు.కాజీపేట పరిధిలోని వైఎస్సార్ నగర్ నివాసితులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలనే డిమాండ్‌పై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వకపోతే, డిప్యూటీ సీఎం భట్టి



విక్రమార్క పర్యటనను అడ్డుకుంటామని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. ఈ క్రమంలో వినయ్ భాస్కర్ స్పందిస్తూ... "వైఎస్సార్ నగర్ గుడిసెవాసులకు న్యాయం చేయకపోతే భట్టి పర్యటన అడ్డుకుంటాం. పట్టాలపై స్పష్టమైన ప్రకటన చేయాలి.. లేదంటే నిరసన తప్పదు" అని స్పష్టం చేశారు.ఈ హెచ్చరికల నేపథ్యంలో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు పోలీసులు అప్రమత్తమయ్యారు. వినయ్ భాస్కర్ ఇంటి వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, స్థానికంగా ఉన్న పలువురు బీఆర్ఎస్ ముఖ్య నేతలు, కార్యకర్తలను కూడా ముందస్తుగా అదుపులోకి తీసుకుంటున్నారు.

# 22ఏ చిక్కులు - యజమానుల తిప్పలు (యూఎల్‌సీ) రిజిస్ట్రేషన్లను తిరస్కరిస్తున్న అధికారులు

**హైదరాబాద్ :**నిషేధిత భూముల జాబితా (22ఏ)లో చేరిన స్థిరాస్తులకు ఎన్ని రకాలుగా ప్రయత్నించినా విముక్తి లభించడం లేదు. అర్బన్ ల్యాండ్ సీలింగ్, అసైన్డ్, వక్ఫ్, భూదాన్, దేవాదాయ తదితర భూములుగా నమోదైన ప్రైవేట్ స్థలాల సమస్యను పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబర్ 24న ప్రత్యేకంగా మెమో నంబర్ 47934ను జారీ చేసింది. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించడం కోసమే ఈ మెమో జారీ చేశారు.కానీ కొత్తగా అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యూఎల్?సీ) కింద ఉన్నాయని వెలుగు చూస్తున్న స్థిరాస్తుల రిజిస్ట్రేషన్లు ఆగిపోతున్నాయి. ప్రభుత్వం వద్ద వివిధ పద్ధతుల్లో కొనుగోలు చేసినవి, వేలం పాట తర్వాత లే అవుట్లుగా మారినవి, హెచ్ఎండీఏ లే అవుట్లు చేసి విక్రయించినవి, వివిధ జీవోలతో క్రమబద్ధీకరణ అయిన స్థలాలు, ఒకే సర్వే నంబరులో ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలు ఉన్నవి, కోర్టు ఉత్తర్వులతో రిజిస్ట్రేషన్లు జరిగిన స్థలాలు ఇలాంటి స్థిరాస్తుల సర్వే నంబర్లు 22ఏ నుంచి తీసేయకపోవడంతో యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రిజిస్ట్రేషన్ తిరస్కరిస్తున్న అధికారులువిక్రయానికో, కుదువ పెట్టడానికో రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లేదాకా వారి ఆస్తి నిషేధిత జాబితాలో ఉందన్న విషయం చాలా మందికి తెలియడం లేదు. ప్రభుత్వం మెమో జారీ చేసినా, అది పాత




దరఖాస్తులకేసంటూ సబ్ రిజిస్ట్రార్లు సున్నితంగా తిరస్కరిస్తున్నారు. మీ ఆస్తిని రీ సర్వే చేయించుకుని రావాలని సూచిస్తున్నారు.సర్వేకు దరఖాస్తు చేస్తే చాలా రోజులు పడుతోందని యజమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. యూఎల్‌సీ జాబితా నుంచి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో 2600 ఎకరాల వరకు విస్తీర్ణాన్ని తీసివేయాల్సి ఉంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోనూ యూఎల్‌సీ సమస్యలు భారీగా ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. హైదరాబాద్ నగరంలోని వల్లభ్‌నగర్, అల్వాల్, శేరిలింగంపల్లి, రామంతాపూర్, మణికొండ, మాదాపూర్, కాప్రా తదితర ప్రాంతాల్లో ఇలాంటి సమస్యలు ఉన్నాయి.నిబంధనలు లేవంటూహైదరాబాద్ మణికొండలో సర్వే నంబర్ 70లో ఉన్న తమ ప్లాట్ విక్రయ రిజిస్ట్రేషన్ కోసం ఆ యజమాని ప్రయత్నిస్తే అది అర్బన్ ల్యాండ్? సీలింగ్ జాబితాలో ఉందని సబ్ రిజిస్ట్రార్ తిరస్కరించారు. ఎక్కడో ఒక మూల చిన్న విస్తీర్ణం యూఎల్‌సీకి సంబంధించినది ఉండడమే దీనికి కారణంగా చూడొచ్చు. స్థానిక సంస్థల అనుమతి పత్రాలుంటే రిజిస్ట్రేషన్‌కు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం సెప్టెంబర్ 24న జారీ చేసిన ఉత్తర్వులున్నా కూడా అవి పాత దరఖాస్తులకే వర్తిస్తాయని అధికారులు చెబుతున్నారు. ఆర్డీవోను, కలెక్టర్‌ను సంప్రదించినా ఈ అంశంలో స్పష్టత లేదన్నారని కక్షిదారు ఆవేదన వ్యక్తం చేశారు.' 8 వేలు, ఇంకొన్ని కలిపి దాదాపు 13 వేల దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి. కోర్టుల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నాం. ఇవి పూర్తికాగానే కొత్త దరఖాస్తులు తీసుకుంటాం. లాంటి పరిస్థితే ఎదురైంది. రిజిస్ట్రేషన్?కు వెళితే స్థలం ఉన్న సర్వే నంబరు 22ఏ జాబితాలో ఉందని అధికారులు తిరస్కరించారు. హెచ్ఎండీఏ నుంచి స్పష్టతనిస్తూ సర్టిఫికెట్ సమర్పించినా, రీ సర్వే చేయించి సర్టిఫైడ్ కాపీ తీసుకుని రావాలని అధికారులు సూచించారని బాధితుడు వాపోయారు.


# మత్తు ముఠాల వెన్నులో వణుకు పుట్టిస్తోన్న 'ఈగల్' - 'ఫాలో ద మనీ'తో రూ.100 కోట్ల ఆస్తుల జప్తు

**హైదరాబాద్ :**తెలంగాణ ఈగల్ ఫోర్స్ వరుస దాడులతో మత్తు ముఠాలను హడలెత్తిస్తోంది. గ్రాము మత్తు పదార్థం దొరికినా సరే అవి ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఎవరు సప్లై చేశారు? అమ్మేదెవరు? కొనేదెవరు? అని ఇలా అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తూ నిందితులకు ఊపిరి ఆడకుండా చేస్తోంది.దిల్లీ, ముంబయి, ఒడిశా, గోవా, బెంగళూరు తదితర రాష్ట్రాలు, నగరాల్లో వరుసగా ఆపరేషన్లు నిర్వహిస్తూ నిందితుల్ని వేగంగా అరెస్టు చేస్తోంది. తాజాగా ఫతేనగర్‌లో గంజాయి విక్రయిస్తున్న ఓ వృద్ధురాలిని అరెస్టు చేసింది. ఆమె దగ్గర గంజాయి కొనుగోలు చేస్తున్న 70 మందిపై కేసులు నమోదు చేశారు. ఈ ఏడాది దాదాపు 800 మంది మత్తు పదార్థాలు వినియోగించినట్లు గుర్తించారు.బాలానగర్‌లో 10 గ్రాముల గంజాయితో ఒకరు పోలీసులకు పట్టుబడ్డారు. నిందితుడు ఇచ్చిన సమాచారంతో ముగ్గురిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. వారి దగ్గర




కొంటున్న 230 మంది పైన పలు సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేశారు. గంజాయి ఒడిశా నుంచి వస్తున్నట్లు విషయం బయటపడింది. ఈగల్ స్పెషల్ టీం అక్కడికి వెళ్లి ఐదుగురిని అరెస్టు చేసి హైదరాబాద్?కు తీసుకువచ్చారు. చిన్న మొత్తంలో స్వాధీనం చేసుకున్న గంజాయి ఆధారంగా 240 మందిపై ఈగల్ అధికారులు కేసు నమోదు చేయడం గమనార్హం.రాజధాని హైదరాబాద్?పై ప్రధాన దృష్టిహైదరాబాద్ కేంద్రంగా డ్రగ్స్ తయారీ, రవాణా జరుగుతున్నట్లు ఈగల్ దర్యాప్తులో బయటపడింది. నిందితులు హైదరాబాద్? నగరంలోని ఖాయిలాపడ్డ ఫ్యాక్టరీల్లో గుట్టుగా డ్రగ్స్ తయారు చేస్తున్నారు. ఇటీవల బీబీనగర్ కేసు దీనికి ఉదాహరణగా చూడొచ్చు. బీబీనగర్‌లో 27.2 కిలోల మెఫిడ్రిన్, 56.98 కిలోల అసిటిన్ లభించడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. దీనిపై దర్యాప్తు ప్రారంభించగా కొండమడుగులోని వేటుకూరి ల్యాబ్స్, మౌలాలిలోని ఎస్ఎం ల్యాబ్స్‌లలో డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు గుర్తించి వాటిని మూసేశారు.ఆస్తుల్ని జప్తు చేసినట్లు ఈగల్ అధికారులు తెలిపారు. 171 మంది నిందితుల ఆస్తుల వివరాలు సేకరించాలని ఈగల్ అధికారులు పోలీస్ శాఖలోని పలు యూనిట్లకు లేఖలు పంపారు.

# భారీ డిస్కౌంట్లు ఇస్తామంటే నమ్మొద్దు: టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరో



**హైదరాబాద్, నవంబర్ 11:** రోజురోజుకూ సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెచ్చరికలు జారీ చేసింది. ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించింది. సైబర్ నేరగాళ్లు ముఖ్యంగా నకిలీ ఆన్‌లైన్ ప్రకటనలు, క్రెడిట్, డెబిట్ కార్డుల పేరుతో ఎక్కువగా మోసాలకు పాల్పడుతున్నారని.. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలంటూ సైబర్ సెక్యూరిటీ బ్యూరో.. ప్రజలకు పబ్లిక్ అడ్వైజరీ జారీ చేసింది. సోషల్ మీడియాలో నకిలీ ప్రకటనల పేరుతో.. వల పన్ని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని పోలీసులు తెలిపారు. ఇందుకు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్‌లను వినియోగిస్తున్నట్లు గుర్తించామన్నారు. ముందుగా.. బ్రాండెడ్ వస్తువులు, ఎలక్ట్రానిక్స్, దుస్తులపై భారీ డిస్కౌంట్లంటూ ప్రకటనలు ఇచ్చి.. అనంతరం డిజిటల్ వాలెట్లు, బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ల ద్వారా డబ్బులు వసూలు చేస్తారని.. ఆ తర్వాత నకిలీ ఆర్డర్ కన్ఫర్మేషన్ పంపి డెలివరీ ఆలస్యమంటూ..డబ్బులు తీసుకున్న తర్వాత బాధితుల ఫోన్ నంబర్లు బ్లాక్ చేయడంతో పాటు.. నకిలీ వెబ్‌సైట్లను కూడా మాయం చేస్తున్నారని పోలీసులు తెలిపారు. ఈ మేరకు వస్తువులు అందకపోవడంతో బాధితులు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయిస్తున్నారని తెలిపారు.

# 15 ఏళ్ల తర్వాత లంచం కేసులో తీర్పు.. మాజీ సీఐకి ఏడాది జైలు

**నిజామాబాద్, నవంబర్11:**



జిల్లాలో పోలీస్ శాఖలో సీఐగా విధులు నిర్వహించిన ధారావత్ బాలాజీ.. లంచం కేసులో దోషిగా ట్రయిల్ కోర్టు నిర్ధారించింది. ఈ నేపథ్యంలో అతడికి కోర్టు జైలు శిక్ష విధించింది. 2011లో లంచం డిమాండ్ చేశారనే ఆభియోగంతో అతడిపై ఏసీబీ కేసు నమోదు చేసింది.15 ఏళ్ల తర్వాత ఈ కేసులో కోర్టు తీర్పు వెలువరించింది. ఒక్కో అభియోగంపై ఏడాది కఠిన కారాగార శిక్ష విధించాలని కోర్టు ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఏకకాలంలో రెండు శిక్షలు అమలు చేయాలని ఈ సందర్భంగా కోర్టు తెలిపింది.అలాగే ధారావత్ బాలాజీకి రూ.10 వేల జరిమానా కూడా కోర్టు విధించింది. గతంలో దచ్‌పల్లిలో ధారావత్ బాలాజీ సీఐగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ కేసులో బాధితుల నుంచి లంచం డిమాండ్ చేశారు. దీంతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు వారు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అతడిపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దాంతో ఈ కేసులో సుదీర్ఘ విచారణ తర్వాత మాజీ సీఐకు కోర్టు కఠిన కారాగార శిక్ష విధించింది.

# ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ప్రభుత్వం భారీ ఏర్పాట్లు - ఈ నెల 20 వరకు రిజిస్ట్రేషన్లు

**హైదరాబాద్:**పెట్టుబడుల ఆకర్షణే ప్రధాన లక్ష్యంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ కోసం ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. డిసెంబర్ 7 నుంచి 9 వరకు జరగనున్న సమ్మిట్‌లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. 4 ప్రత్యేక హాళ్లలో 52 రంగాలకు చెందిన సమావేశాలు, ప్రదర్శనలు జరిగేలా ప్రణాళిక చేశారు. సమ్మిట్‌లో తొమ్మిది ప్రధాన ఎక్స్‌పోలు, కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, వ్యాపార ప్రతినిధులు, స్టార్టప్ సంస్థలు, పారిశ్రామిక రంగ నిపుణులు ప్రత్యేక సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని ప్రభుత్వం వెల్లడించింది. గతేడాది గ్లోబల్ సమ్మిట్‌తో పోలిస్తే ఈసారి ప్రదర్శన ప్రాంగణాన్ని భారీగా విస్తరిస్తున్నారు.




ఫ్రమ్ ప్లెడ్జ్ టు ప్రొడక్ట్ నినాదంతో సదస్సు కార్యక్రమాలను రూపొందించారు. పెట్టుబడి హామీ, భూమి కేటాయింపు, పరిశ్రమల స్థాపన, ఉద్యోగాల కల్పన, ఉత్పత్తి ఇలా 5 దశల్లో పెట్టుబడి ప్రయాణాన్ని వివరించనున్నారు. ప్రారంభ ప్లీనరీతో పాటు 4 ప్రత్యేక హాళ్లలో 52 రంగాల వారీగా సమావేశాలు జరగనున్నాయి. ఇంజిన్స్ ఆఫ్ తెలంగాణ, ది వైడర్ ఎకానమీ, ది తెలంగాణ స్టాక్, ది సోషల్ సెక్టార్ ఫోరం పేర్లతో ఈ హాళ్లను ఏర్పాటు చేస్తారు. పారిశ్రామికవేత్తలు, మం త్రుల మధ్య ప్రత్యక్ష చర్చలకు సీఈ వో-మంత్రి డీల్ ఫ్లోర్, ప్రభుత్వ-వ్యాపార సంస్థల సమన్వయానికి ప్రత్యేక డెస్క్ అందుబాటులో ఉంటుంది.విదుదల చేయ నున్నారు. ఆసక్తి ఉన్న స్టార్టప్‌లు, ఆవిష్కర్తలు ఈ నెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపింది. రక్షణ రంగానికి పెద్దపీట వేయనున్నారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు వ్యాపార ప్రదర్శనలు నిర్వహించి, 10 నుంచి 13 వరకు ప్రజల సందర్శనకు అవకాశం కల్పిస్తారు. సదస్సు ప్రారంభం రోజు ప్రత్యేక ఏరోబాటిక్ ఎయిర్ షో నిర్వహించనున్నారు. రక్షణ, అంతరిక్షం, ఏరోస్పేస్ రంగాల నుంచి 35, ఆరోగ్య, బయో టెక్నాలజీ, ఔషధ రంగాల నుంచి 30 స్టార్టప్‌లు పాల్గొంటాయి. వ్యవసాయం, ఇంధనం, వైద్యం, విద్య, ప్రజా మౌలిక సదుపాయాల రంగాల్లో వినూత్న ఆలోచనలను ఆహ్వానిస్తున్నారు. యా నిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, ఎక్స్‌టెండెడ్ రియాలిటీ రంగాలకు చెందిన ఇండియాజాయ్-2026 కార్యక్రమాన్ని డిసెంబర్ 7 నుంచి 13 వరకు నిర్వహిస్తారు. 300 మంది కూర్చునేలా ఈ-స్పోర్ట్స్ అరేనా ఏర్పాటు చేస్తారు. క్రియేటర్స్ కార్నర్‌ను కామిక్ కాన్‌తో కలిసి నిర్వహించనున్నారు. 60 కంపెనీలు తమ ఉత్పత్తులు, సాంకేతికతను ప్రదర్శించనున్నాయి. తెలంగాణ పెవిలియన్‌లో ఇఖత్, బతుకమ్మ థీమ్‌తో అలంకరణ, ప్రత్యక్ష చేనేత ప్రదర్శన, 360 డిగ్రీల ప్రొజెక్షన్ హాలు, కాకతీయ శిల్పకళ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

## నెల్లూరులో భూముల స్కాం.. మేకపాటి రాజగోపాల్‌పై కేసు నమోదు



**నెల్లూరు, నవంబర్ 11:** జిల్లాలో దాదాపు రూ.147.79 కోట్లు విలువ చేసే భారీ భూముల స్కాం వెలుగులోకి వచ్చింది. నకిలీ పత్రాలు, సంతకాలతో తమ భూములను రిజిస్ట్రేషన్ చేయించుకున్నారంటూ వైసీపీ నేత మేకపాటి రాజగోపాల్ రెడ్డిపై.. ఆయన సొంత మేనల్లుడు పోలీసులకు ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది.దాదాపు రూ. రూ.147.79కోట్లు విలువైన భూములను నకిలీ పత్రాలు, నకిలీ వ్యక్తుల ఫొటోలు, సంతకాలు, వేలిముద్రలతో మార్టిగేజ్ రిజిస్ట్రేషన్ చేశారంటూ రాజగోపాల్ రెడ్డి సొంత మేనల్లుడు బిజివేముల సురేంద్రనాథ రెడ్డి ఆరోపించారు. ఈ వ్యవహారంపై గత నెల 30న పొదలకూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సురేంద్రనాథ రెడ్డి ఫిర్యాదు మేరకు × 419, 420, 467, 468, 471, 120(దీ) తీ/ఇ 34 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.వైసీపీ నేత మేకపాటి రాజగోపాల్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు శ్రీదేవి, అభిషేక్ రెడ్డి, అభినవ్ రెడ్డి, ఆయన బావ పాపకన్ను ప్రభాకర్ రెడ్డి, మరికొందరిపై కేసు నమోదు అయ్యింది. అంతేకాకుండా.. నెల్లూరులోని ఇండియన్ బ్యాంక్ అధికారుల పాత్రపైనా విచారణ జరపాలని సురేంద్రనాథ రెడ్డి డిమాండ్ చేస్తున్నారు.

# రాప్తాడు నిందితుడి కాలును భద్రపరచండి – అధికారులకు హైకోర్టు ఆదేశం

**అనంతపురం జిల్లా :**రాప్తాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై ఎలక్ట్రిక్ రంపంతో దాడి చేసిన కేసులో నిందితుడు హేమంత్ కాళ్లపై పోలీసులు కాల్పులు జరిపిన నేపథ్యంలో. తొలగించిన కాలును భద్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, పోలీసులను హైకోర్టు ఆదేశించింది.రాప్తాడు ఘటన నిందితుడు హేమంత్ మోకాళ్ల కింది భాగంలో కాల్పులు జరిపిన పోలీసులపై సీబీఐతో దర్యాప్తు చేయించాలని కోరుతూ మంగళగిరికి చెందిన న్యాయవాది గుండా గోపికృష్ణ హైకోర్టులో పిల్ వేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే గోపికృష్ణ తాజాగా వైద్యులు తొలగించిన హేమంత్ కాలును భద్రపరిచేలా ఆదేశించాలని, విద్యాశాఖ అధికారులను ప్రతివాదులుగా చేర్చాలని రెండు అనుబంధ పిటిషన్లు వేశారు.ఈ పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున న్యాయవాది బాలయ్య వాదనలు వినిపించారు. పోలీసుల కాల్పుల విషయంలో వాస్తవాలను తేల్చేందుకు తొలగించిన కాలును భద్రపరచాల్సిన అవసరం ఉందని ధర్మాసనానికి తెలిపారు. ఈ వ్యాజ్యంలో విద్యాశాఖ అధికారులను ప్రతివాదులుగా చేర్చాలని కోరారు.



అనంతరం ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది ప్రణతి వాదనలు వినిపించారు. నిందితుడు హేమంత్? శరీరం నుంచి తొలగించిన కాలుకు నిబంధనల ప్రకారం ఫోరెన్సిక్ పరీక్షలు నిర్వహిస్తారని న్యాయస్థానానికి వివరించారు. పూర్తి వివరాలను కోర్టు ముందు ఉంచేందుకు సమయం కావాలన్నారు. ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం నిందితుడు హేమంత్ కాళ్లపై పోలీసులు కాల్పులు జరిపిన నేపథ్యంలో తొలగించిన కాలును భద్ర పరిచేందుకు చర్యలు తీసుకోవాలని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, పోలీసులను ఆదేశించింది. తొలగించిన కాలును భద్ర పరచాలంటూ పిటిషనర్ దాఖలు చేసిన అనుబంధ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని అధికారులకు స్పష్టంచేసింది.మరోవైపు విద్యాశాఖ అధికారులను పిల్‌లో ప్రతివాదులుగా చేర్చాలంటూ పిటిషనర్ వేసిన ఇంప్లీడ్ పిటిషన్?ను కొట్టివేసింది. పిల్‌లో చేసిన అభ్యర్థనకు విద్యాశాఖ అధికారులను ప్రతివాదులుగా చేర్చాలని కోరడానికి ఏవిధమైన సంబంధం కనిపించడం లేదని తేల్చిచెప్పింది. తదుపరి విచారణను డిసెంబర్ 30కి వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం ఉత్తర్వులిచ్చింది.అసలేం జరిగిదంటే : అనంతపురం జిల్లా రాప్తాడు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థినిపై హేమంత్ అనే ఉన్మాది అక్టోబర్? 31న (శనివారం) ఎలక్ట్రిక్ రంపంతో విచక్షణారహితంగా దాడి చేశాడు. దీంతో బాలిక ముఖం, తల, వీపు భాగాల్లో లోతైన గాయాలయ్యాయి. తరగతిలో జరుగుతున్న ఈ దారుణాన్ని చూసి అంతా భయాందోళనకు గురయ్యారు. ఓ విద్యార్థిని మాత్రం ధైర్యంగా ఉన్మాదిని అడ్డుకునేందుకు ప్రయత్నించింది. ఈ క్రమంలో ఆమె రెండు కాళ్లకూ తీవ్ర గాయాలయ్యాయి అంతా కేకలు వేయడంతో నిందితుడు రంపాన్ని అక్కడే వదిలి పరారయ్యాడు. రక్తపుమడుగులో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న బాలికతో పాటు, గాయపడిన విద్యార్థినిని స్థానికులు అనంతపురం ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత బాధితురాలిని మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

# పులివెందుల కేసులో జగన్‌కు ఊరట ఉత్తర్వులు జారీ చేసిన హైకోర్టు

**అమరావతి:** ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉండగా అధికారుల విధులకు ఆటంకం కలిగించడం, పలువురితో పులివెందుల మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నాకు దిగిన కేసులో వైఎస్సార్సీపీ అధినేత జగన్‌కు హైకోర్టులో ఊరట లభించింది. వైఎస్సార్ కడప జిల్లా పులివెందుల అర్బన్ పోలీసులు నమోదు చేసిన కేసులో జగన్‌పై తదుపరి చర్యలన్నింటిని నిలుపుదల చేస్తూ మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. ఫిర్యాదిదారుడు, మండల విద్యాధికారి రఫిక్‌కు నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించింది. హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ వై.లక్ష్మణరావు ఈమేరకు ఉత్తర్వులిచ్చారు.ఎన్నికల వేళ జగన్ ఆయన అనుచర బృందం సుమారు 70 మందికి పైగా పులివెందుల పురపాలక కార్యాలయం వద్ద ధర్నాకు దిగడం, అధికారుల విధులకు ఆటంకం కలిగించడం, అధికారులను పక్కకు తోసివేయడం తదితర ఘటనలపై మండల విద్యా అధికారి రఫిక్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈనెల 1న పులివెందుల పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. తనపై కేసును కొట్టేయాలని జగన్ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ కేసు ఆధారంగా తనపై పోలీసుల తదుపరి చర్యలను నిలువరిస్తూ మధ్యంతర ఉత్తర్వులివ్వాలని కోరారు.ఉత్తర్వులిస్తే దర్యాప్తుపై ప్రభావం: పోలీసుల తరఫున పీపీ లక్ష్మీనారాయణ వాదనలు వినిపిస్తూ "దర్యాప్తు ప్రాథమిక దశలో ఉంది. అనుమతి లేకుండా పిటిషనర్ ధర్నాకు దిగారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించారు. ఇప్పటికే 13 మంది సాక్షులను విచారించాం.



వారందరూ జగన్‌కు వ్యతిరేకంగా వాంగ్మూలాలు ఇచ్చారు. ఈ దశలో మధ్యంతర ఉత్తర్వులిస్తే దర్యాప్తుపై ప్రభావం చూపుతుంది" అని అన్నారు.అసలేం జరిగిదంటే : ఈ నెల 1న, మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేసేందుకని బెంగళూరు నుంచి ప్రత్యేక హెలికాప్టర్?లో జగన్ పులివెందులకు వచ్చారు. పులివెందులలో తాను నివసించే ప్రాంతం సమీపంలోని పోలింగ్ బూతుల్లో తప్ప ఎక్కడా వైఎస్సార్సీపీ ఏజెంట్లు లేకుండా అన్ని కేంద్రాలను టీడీపీ నేతలు ఆక్రమించారని ఆరోపించారు. తమ ఏజెంట్లను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించలేద న్నారు. ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా జరగకుండా యథేచ్ఛగా దొంగ ఓట్లు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు, అధికారులు అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారని ఆరోపణలు చేశారు.ఈ క్రమంలోనే వైఎస్సార్సీపీ శ్రేణులు, ఏజెంట్లతో కలిసి వైఎస్? జగన్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లారు. అయితే అంతమందిని పోలీసులు లోపలికి అనుమతించలేదు. దీంతో ఆగ్రహించిన ఆయన, ఎంపీ అవినాశ్? రెడ్డితో కలిసి ఆర్వో కార్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయించారు. ఏజెంట్లతో కలిసి నేలపై కూర్చొని నిరసన తెలిపారు. జగన్ వద్దకే వచ్చిన ఆర్వోకు వినతిపత్రం అందించారు. 'మీకు పైనుంచి ఆదేశాలు ఏమైనా రావచ్చు. ఒత్తిళ్లు వచ్చినాగానీ మీ అధికారం వినియోగించుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని హరిస్తున్న వారిని అడ్డుకోవాలి. రీపోలింగ్ నిర్వహించేలా అధికారులు నిర్ణయం తీసుకోవాలని' వైఎస్ జగన్ విజ్ఞప్తి చేశారు. ఇలాంటి పరిస్థితులు ఉంటే భవిష్యత్?లో ఇక ఎన్నికలు జరగవని వ్యాఖ్యానించారు. తాను పిలుపు ఇచ్చి ఉంటే ఈ ఎన్నికలే ఆగిపోయేవని కానీ ప్రజాస్వామ్యంపై గౌరవంతోనే అలా చేయలేదన్నారు.


## శ్రీకాళహస్తిలో గంజాయి స్వాధీనం.. ఒకరి అరెస్ట్



**తిరుపతి, నవంబర్ 11:** జిల్లాలోని శ్రీకాళహస్తి ప్రాంతంలో గంజాయి అక్రమ విక్రయాలకు పాల్పడుతున్న వ్యక్తిని రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు అక్కుర్తి రైల్వే గేటు సమీపంలో తనిఖీలు నిర్వహించి.. అనుమానాస్పదంగా ఉన్న బర్రి మోహన్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి అక్రమంగా విక్రయించేందుకు తీసుకొచ్చిన 1,100 గ్రాముల గంజాయితో పాటు ఒక బైక్, సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని విచారించగా, ఒడిశా రాష్ట్రం నుంచి గంజాయిని తీసుకొచ్చి స్థానికంగా విక్రయిస్తున్నట్లు వెల్లడించినట్లు సమాచారం. గంజాయి అక్రమ రవాణా, విక్రయాల వెనుక మరెవరైనా ఉన్నారా? ఈ వ్యవహారంలో ఇతర వ్యక్తుల ప్రమేయం ఉందా? అనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పోలీసులు స్పష్టం చేశారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి నిల్వలు.. అక్రమ విక్రయాలు లేదా రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసినట్లయితే ప్రజలు నిర్భయంగా పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం ఉంటే వెంటనే డయల్ 112కు ఫోన్ చేసి పోలీసులకు సహకరించాలని కోరారు.


## విదేశీ ఉద్యోగాల పేరుతో మోసం.. ఏజెంట్‌పై పీడీ యాక్ట్ నమోదు

**విశాఖపట్నం,** కంబోడియా, మయన్మార్ దేశాలకు నిరుద్యోగ యువతను తరలించి సైబర్ నేరాలకు పాల్పడుతున్న ప్రధాన ఏజెంట్ చుక్క రాజేశ్ వినయ్ కుమార్‌పై విశాఖపట్నం పోలీసులు పీడీ (గ్రాం) యాక్ట్ నమోదు చేశారు. తక్కువ చదువుకున్నా పర్లేదంటూ, ఏసీ రూముల్లో లక్షల్లో జీతమంటూ ఆశచూపించి అమాయకులను ఏజెంట్ మోసం చేసినట్లుగా పోలీసులు గుర్తించారు. గాజువాక కేంద్రంగా ఇన్‌స్టిట్యూట్ నడుపుతున్న రాజేశ్ పలువురు నిరుద్యోగులను విదేశాలకు పంపి మోసం చేసినట్లుగా పోలీసులు నిర్ధారించారు.కంబోడియా, బ్యాంకాక్ వెళ్లిన యువకులతో ఇండియాకు వ్యతిరేకంగా సైబర్ స్కామ్స్ చేయిస్తూ అక్కడ తీవ్ర వేధింపులకు గురిచేశారని బాధితులు పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు. నిరుద్యోగుల నుంచి నగదు, ఫోన్‌పే ద్వారా డబ్బులు వసూలు చేసి ఫ్లైట్ టికెట్లు, ఈ-వీసాలను ఏజెంట్ రాజేశ్ ఏర్పాటు చేసినట్లు పోలీసులు గుర్తించారు. అక్కడ ఉండే విదేశీ ఏజెంట్లకు ఇక్కడి నిరుద్యోగులను అమ్ముకుంటున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు.చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై తమకు ఫిర్యాదు చేయాలని విశాఖపట్నం పోలీసులు పేర్కొన్నారు.




# పీఆర్పీ.. విజయసాయి రెడ్డి కొత్త పార్టీ ప్రకటన

**విజయవాడ, నవంబరు 11 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో కొత్త పార్టీ ఆవిర్భవించింది. పరివర్తన రాజనీతి పార్టీ పేరుతో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కొత్త పార్టీని ప్రకటించారు. పార్టీ జెండా మధ్యలో ధర్మచక్రం గుర్తు, తెలుపు, కాషాయ రంగులో ఉండేలా పార్టీ జెండాను ఆయన రూపొందించారు.దేవతల సాక్షిగా రాజకీయ పార్టీని ప్రారంభించా..పార్టీ లాంఛింగ్ అనంతరం పరివర్తన రాజనీతి పార్టీ అధినేత విజయసాయి రెడ్డి ప్రసంగించారు. దేవతల సాక్షిగా రాజకీయ పార్టీని ప్రారంభించానని స్పష్టం చేశారు. మార్పు అన్నది ప్రజలే తీసుకురావాలని ఆకాంక్షించారు. ఏపీ భవిష్యత్తు ఏ నాయకుడు చేతుల్లో లేదని.. ప్రజల చేతుల్లో ఉందని వ్యాఖ్యానించారు. అధికార, ప్రతిపక్షాలు రెండు తప్పు చేస్తున్నాయని చెప్పుకొచ్చారు. నిజం, లెక్క, ప్రజల అవసరాలు అధికార, ప్రతిపక్షాలకి కనబడటం లేదని తెలిపారు. తప్పు ఎవరు చేసిన ప్రశ్నించాల్సిందేనని అన్నారు. ప్రశ్నించడం ప్రజల హక్కు అని చెప్పారు. పీఆర్పీ అంటే మీలోని నాయకత్వ లక్షణాలను పైకి తీసుకురావడమే తమ పార్టీ లక్ష్యమని ఉద్ఘాటించారు. ఐదు కోట్ల ఆంధ్ర ప్రజలను రెండు కుటుంబాలే శాసిస్తున్నాయని తెలిపారు. ఆ రెండు కుటుంబాలే శాసించాలా..ఆ రెండు కుటుంబాలే శాసించాలా.. ఆ కుటుంబాల ఆధిపత్యం వద్దని విజయ సాయిరెడ్డి పేర్కొన్నారు. ఆ రెండు కుటుంబాల నుంచే సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు కావాలా అని ప్రశ్నించారు. తండ్రి సీఎం అయితే కుమారుడు సీఎం కావాలా అని అడిగారు. ప్రతి కులంలో నాయకులు ఉంటారు.. పుడతారని చెప్పుకొచ్చారు. వారసత్వ రాజకీయాలకు స్వస్తి చెప్పి యువతనే సీఎంగా చేయాలనేది తమ పార్టీ లక్ష్యమని వ్యాఖ్యానించారు. తుఫాన్ వచ్చినప్పుడు ప్రశాంతత ఎలా ఉంటుందో రాబోయే రోజుల్లో రాజకీయ ప్రకంపనలు జరగడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పాలకుల అరాచక పాలనపై విస్పోటనం ఎలా ఉంటుందో భవిష్యత్తులో ప్రజలే చూస్తారని అన్నారు. దుష్ట పరిపాలనకు ఈ సందర్భంగా తాను సవాల్ విసురుతున్నానని విజయ సాయిరెడ్డి పేర్కొన్నారు.ఓటు వేయడంతోనే ప్రజల పాత్ర ముగిసిపోదు..ఓటు వేయడంతోనే ప్రజల బాధ్యత ముగిసిపోదని, అక్కడి నుంచే ప్రజాస్వామ్యంలో వారి అసలైన పాత్ర ప్రారంభమవుతుందని విజయ సాయిరెడ్డి వ్యాఖ్యానించారు. అధికార, ప్రతిపక్షాల ఆత్మప్రశంసలు, రాజకీయ విమర్శల హోరులో నిజాలు, లెక్కలు, ప్రజల ప్రాథమిక అవసరాలు కనుమరుగవుతున్నాయని తెలిపారు. ఎవరు తప్పు చేసినా నిలదీసి ప్రశ్నించాలని అన్నారు. ప్రస్తావించారు. ఇప్పుడు బయటకు వచ్చానని.. అక్కడి నుంచి వచ్చేవారికి ఈ పార్టీ తలపు ఎప్పుడూ తెరిచే ఉంటుందని స్పష్టం చేశారు. ఏపీలో 175కు 175 సీట్లలో పీఆర్పీ పోటీ చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో 26 కులాలను బీసీల నుంచి తొలగించారని. ఈ విషయం గురించి సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడతానని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.




# సంతకాలు ఫోర్జరీ చేసి రూ.147.79 కోట్ల రుణం – వైఎస్సార్సీపీ నేతపై మోసం కేసు

**అమరావతి:** నెల్లూరు జిల్లాలో భారీ భూ అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. సంతకాలు ఫోర్జరీ చేసి తమ భూములను సెక్యూరిటీగా చూపిస్తూ రూ. 147.79 కోట్ల రుణం పొందారని బిజివేముల సురేంద్రనాథ్‌రెడ్డి అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉదయగిరి వైఎస్సార్సీపీ ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డిపై పొదలకూరు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు కాగా ఈ వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లికి చెందిన సురేంద్రనాథ్ రెడ్డి, మేకపాటి రాజగోపాల్ రెడ్డి బంధువులు. సురేంద్రనాథ్ రెడ్డికి విశాఖపట్నం పరవాడ మండలం లంకెలపాలెంలో సర్వే నంబరు



174/3 బీ1లో 2.89 ఎకరాల భూమి ఉంది. రాజగోపాల్ రెడ్డి ఈ ఆస్తిపత్రాలను దొంగిలించి తమ గుర్తింపు కార్డులు, ఫోర్జరీ సంతకాలతో నెల్లూరు ట్రంక్ రోడ్డులోని బ్యాంకులో మిత్రా వీడీబీ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట రూ.147.79 కోట్ల రుణం పొందారని సురేంద్రనాథ్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తాకట్టు : తన ఆస్తిపత్రం చోరీకి గురైందని బెంగళూరు సిటీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులకు 2016లో ఫిర్యాదు చేసినట్లు అందులో పేర్కొన్నారు. అదే ఏడాది నవంబరు 29న పొదలకూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రాజగోపాల్ రెడ్డి ఈ పత్రాలు తాకట్టు పెట్టినట్లు గుర్తించానని అన్నారు. రిజిస్టర్డ్ డాక్యుమెంట్లలో ఫొటోలు, సంతకాలు, వేలిముద్రలు ఫోర్జరీ చేశారని, చెల్లుబాటయ్యే జీపీఏ వివరాలు లేవని, చిరునామాల్లో తేడాలు ఉన్నాయని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. ఈ తాకట్టు పత్రం ఆధారంగా సదరు కంపెనీ అనకాపల్లి కోర్టులో కేసు వేసిందని దీనివల్ల తన ఆస్తి హక్కులకు భంగం వాటిల్లుతోందని ఫిర్యాదులో సురేంద్ర పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసి ఒరిజినల్ బ్యాంకు, రిజిస్ట్రేషన్ రికార్డులను స్వాధీనం చేసుకోవాలని సురేంద్రనాథ్‌రెడ్డి పోలీసులను కోరారు. సంతకాలు, బయోమెట్రిక్స్‌పై ఫోరెన్సిక్ పరీక్ష జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కేసులో ఏ1గా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, ఏ2గా మేకపాటి శ్రీదేవి, ఏ3గా మేకపాటి అభిషేక్‌రెడ్డి, ఏ4గా మేకపాటి అభినవ్‌రెడ్డి, ఏ5గా పాపకన్ను ప్రభాకర్‌రెడ్డి, ఏ6గా రఘునాథన్‌లను చేర్చారు.

## విశాఖ సీఐఐ సమ్మిట్‌లో రూ.11 లక్షల కోట్ల ఎంఓయూలు: కూటమి నేతలు

**విశాఖపట్నం, నవంబర్ 11:** విశాఖలో సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్-2026 జరగనుంది. ఈ సందర్భంగా సదస్సు ఏర్పాట్లను మంత్రి డోలా వీరాంజనేయ స్వామి, ఎంపీ శ్రీభరత్, కూటమి ఎమ్మెల్యేలు వంశీ కృష్ణ శ్రీనివాస్, విష్ణు కుమార్ రాజు పరిశీలించారు. అనంతరం నేతలు మీడియాతో మాట్లాడుతూ.. సీఐఐ సదస్సు వివరాలను వెల్లడించారు. ఆర్థిక రాజధాని, సుందర నగరం విశాఖ అని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. విశాఖలో 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు జరుగనుందని.. వరుసగా రెండోసారి ఇదే ప్రాంతంలో సదస్సు జరుగుతోందన్నారు. భారత ఉపరాష్ట్రపతితో పాటు సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు హాజరుకానున్నారని తెలిపారు.ఈ సదస్సులో సుమారు రూ.11 లక్షల కోట్లకు ఎంఓయూలు జరగనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈరోజు సాయంత్రం సీఎం చంద్రబాబు విశాఖ వస్తున్నారని.. ఈరోజు జరిగే కొన్ని సమావేశాల్లో సీఎం పాల్గొంటున్నట్లు చెప్పారు.31వ సీఐఐ భాగస్వామ్య సదస్సును విజయవంతం చేయాలని మంత్రి డోలా వీరాంజనేయ స్వామి పిలుపునిచ్చారు.



# 'రామమందిర విరాళాల లెక్కలను బహిర్గతం చేయాలి'



**న్యూ ఢిల్లీ :**అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగం వ్యవహారంపై కాంగ్రెస్? మరోసారి విమర్శలు గుప్పించింది. ఈ కేసులో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్), బీజేపీ, విశ్వహిందూ పరిషత్ (వీహెచ్పీ) నేతల పాత్రపైనా విచారణ జరగాలని డిమాండ్ చేసింది. ఆలయ నిర్మాణం, నిర్వహణ, విరాళాల సేకరణ, లెక్కింపు, బ్యాంకులో జమ చేసే ప్రక్రియల్లో ఆయా సంస్థలకు చెందినవారే కీలక బాధ్యతల్లో ఉన్నారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఆరోపించారు. విరాళాలకు సంబంధించిన పూర్తి ఆర్థిక లెక్కలను బహిర్గతం చేయాలని, దర్యాప్తు పరిధిని విస్తరించాలని కోరారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్? చేశారు. 'ఆలయ విరాళాల లెక్కల్లో అవకతవకలు జరుగుతున్నాయని 2021లోనే అప్పటి ఖాతాల అధికారి మహిపాల్ సింగ్ గుర్తించి, ట్రస్టు ప్రతినిధులు చంపత్ రాయ్, గోపాల్ రావు దృష్టికి తీసుకెళ్లినట్లు మీడియా కథనాలు చెబుతున్నాయి. అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవడానికి బదులుగా ఫిర్యాదు చేసిన అధికారినే విధుల నుంచి తొలగించారు. ఇంతకుముందే అక్రమాల సమాచారం అందినప్పుడు ట్రస్టు ప్రతినిధుల పాత్రపై ఎందుకు విచారణ జరగలేదు. ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తుల వివరణ, దర్యాప్తు సంస్థల నిర్ధారణ ఇంకా కీలకం. ఆలయ నిర్మాణ పనులను పర్యవేక్షించిన ఇంజినీర్ దినానాథ్ వర్మ కూడా ట్రస్టు కార్యాలయంలో పనుల కోసం 40 శాతం కమీషన్ అడిగారు. దీనికి సంబంధించిన ఆడియో రికార్డింగ్ను చంపత్ రాయ్కు వినిపించిన తర్వాత తననే ప్రాజెక్టు నుంచి తొలగించారని వర్మ చెప్పినట్లు వార్తలు వచ్చాయి. ఈ ఆరోపణలపై చంపత్ రాయ్ నేరుగా విచారించారా? అక్రమాల గురించి ముందే తెలిసి ఉంటే ఆయనతో పాటు అనిల్ మిశ్రా, గోపాల్ రావులను నిందితులుగా కాకుండా సాక్షులుగా ఛార్జిషీట్లో ఎందుకు చేర్చారు' అని జైరాం రమేశ్ ప్రశ్నించారు. నిందితులకు ఆర్ఎస్ఎస్తో సంబంధాలువిరాళా ల దుర్వినియోగం కేసులో నిందితులుగా ఉన్న కొందరికి ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్తో సంబంధాలున్నాయని జైరాం రమేశ్ ఆరోపించారు. ప్రకటనలు ఇచ్చి, ఎంపిక కమిటీలు ఏర్పాటు చేసిన ట్రస్టు, కోట్లాది రూపాయల విరాళాల లెక్కింపు బాధ్యతలను మాత్రం ఎలాంటి ప్రకటనలు, ఇంటర్వ్యూలు నిర్వహించలేదని విమర్శించారు. సన్నిహితులకు ఉద్యోగాలు ఇచ్చిన వారిని కూడా విచారణ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.మోదీ, యోగి ప్రభుత్వాలపై ప్రశ్నలు2020 ఫిబ్రవరి 5న లోక్సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు ఏర్పాటును ప్రకటించిన విషయాన్ని జైరాం రమేశ్ గుర్తు చేశారు. ట్రస్టు సభ్యుల ఎంపికకు అనుసరించిన ప్రమాణాలు, నిర్ణయాల ప్రక్రియను ప్రజలకు వెల్లడించలేదని విమర్శించారు. ఆలయ నిర్మాణానికి సంబంధించిన కార్యక్రమాల్లో ప్రధాని మోదీ, ఉత్తర్ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రచారానికి ప్రాధాన్యమిచ్చారని, విరాళాల దుర్వినియోగం ఆరోపణలపై మాత్రం మౌనంగా ఉన్నారని ఆరోపించారు. ట్రస్టు విజ్ఞప్తి మేరకే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (ఎస్ఐటీ) ఏర్పాటు చేసిందని ఉత్తర్ప్రదేశ్ శాసనసభలో ముఖ్యమంత్రి చెప్పిన విషయాన్నీ ప్రస్తావించారు. అయితే తొలి ఎస్ఐటీ నివేదిక ట్రస్టు ప్రతినిధులకే అందిందని, ప్రజలకు మాత్రం ఎందుకు వెల్లడించడం లేదని ప్రశ్నించారు.

# దీపావళి వస్తేనే కాలుష్యం గుర్తుకొస్తోందా.. సీఎం యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు..



**న్యూ ఢిల్లీ :**దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా కాల్చడంతో దేశంలోని పలు నగరాల్లో వాయు కాలుష్యం పెరిగిందన్న ఆందోళనలపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. పండుగ సమయంలో ప్రజలు టపాసులు కాలిస్తేనే కొందరికి కాలుష్యం గుర్తుకొస్తోందని వ్యాఖ్యానించారు. ఒకరోజు బాణసంచా కాల్చడం వల్ల ఏర్పడిన కాలుష్యం తొందరగానే తగ్గిపోతుందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు .దీపావళి వేడుకలపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఎలాంటి నిషేధాలూ విధించలేదని స్పష్టం చేశారు. బుధవారం ఉత్తరప్రదేశ్లో జరిగిన ఓ ప్రభుత్వ కార్యక్రమంలో యోగి ఆదిత్యనాథ్ ఈ వ్యాఖ్యలు చేశారు. దీపావళి వేడుకలను ప్రజలు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారని, పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారని తెలిపారు. దీనిపై కొందరు కాలుష్యం పెరిగిందంటూ విమర్శలు చేస్తున్నారని అన్నారు. ప్రజలు ఒకరోజు టపాసులు కాల్చితే కాలుష్యం గురించి మాట్లాడుతున్నారని, కానీ అవినీతి కార్యకలాపాలతో మొత్తం వ్యవస్థను కలుషితం చేసిన వారిని ఎవరూ ప్రశ్నించడం లేదని వ్యాఖ్యానించారుదీపావళి వేడుకల సమయంలో అయోధ్యలో తాను కూడా బాణసంచా కాల్చే కార్యక్రమంలో పాల్గొన్నట్లు యోగి తెలిపారు 2017కు ముందు ఉత్తరప్రదేశ్లో హోలీ, దీపావళి, విజయదశమి, జన్మాష్టమి, శివరాత్రి, క్రిస్మస్, ఈద్ వంటి పండుగలు వచ్చినప్పుడు అల్లర్లు జరిగేవని ఆరోపించారు. ప్రస్తుతం ప్రజలు ప్రశాంతంగా పండుగలు జరుపుకునే పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. పండుగల సమయంలో ప్రజలు సంతోషంగా వేడుకలు జరుపుకుంటే కాలుష్యం గురించి మాట్లాడుతున్నారని, ఇతర తప్పిదాల విషయంలో మాత్రం అదే స్థాయిలో ప్రశ్నలు రావడం లేదని విమర్శించారు.

# భారత మాజీ ఉప రాష్ట్రపతికి అస్వస్థత.. ఎయిమ్స్లో చికిత్స



**న్యూఢిల్లీ, నవంబర్11:** భారత మాజీ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. బుధవారం ఉదయం న్యూఢిల్లీలోని నడుస్తూ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. అనంతరం స్పృహ కొల్పోయారు. దీంతో సిబ్బంది వెంటనే ఆయనను పీసీఆర్ వాహనంలో ఇంటికి తరలించారు. ఆయనకు వైద్య బృందం చికిత్స అందించింది. అయితే జగదీప్ ధనకర్ ఆరోగ్యం ఆందోళనకరంగా మారింది. దీంతో ఆయనను హుటాహుటిన ఎయిమ్స్కు తరలించారు. ఆయన ఆరోగ్యంపై ఎయిమ్స్ వర్గాలు ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. కార్డియాలజీ విభాగం వైద్యుల పర్యవేక్షణలో ఆయన ఉన్నారని తెలుస్తుంది

# 'సూపర్ పీఎంగా మారేందుకే ప్రధాని పదవిని వద్దనుకున్నారు'- సోనియా గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ ఎద్దేవా



**న్యూ ఢిల్లీ :**కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తన ఆత్మకథలో ప్రధాని పదవిని వద్దనుకున్నట్లు చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర స్థాయిలో విమర్శలు చేసింది. ప్రధాని పదవిని వద్దనుకుని ఆమె చేసిన గొప్ప త్యాగం కేవలం సూపర్ ప్రీమియర్గా మారడానికేనని ఎద్దేవా చేసింది. ఖూనీ హయాంలో ప్రధాని పదవిని వదులుకున్న సోనియా, కేబినెట్ హోదా కలిగిన నేషనల్ అడ్వైజరీ కమిటీ (చీఫ్ూజ) ఛైర్పర్సన్ పదవిని స్వీకరించారని బీజేపీ అధికార ప్రతినిధి సుధాంశు త్రివేది గుర్తు చేశారు. ఇలాంటి త్యాగాన్ని ప్రపంచంలో మరెక్కడా చూడలేమని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఆ పదవిపై వివాదం చెలరేగడంతో ఆమె రాజీనామా చేయాల్సి వచ్చిందని వెల్లడించారు. ఆ తర్వాత ఎన్నికల్లో గెలిచి వచ్చేలోపు ఆమె కనుసన్నల్లో నడిచే మన్మోహన్ సింగ్ ప్రభుత్వం నిబంధనలను మార్చి చీఫ్ూజ ఛైర్మన్ పదవిని లాభదాయక పదవుల జాబితా నుంచి తొలగించిందని ఆరోపించారు.

"ప్రధానమంత్రి పదవిని వదులుకుని ఆమె సూపర్ పీఎం అవ్వడం ఎంత గొప్ప త్యాగం! ప్రధానమంత్రి పదవిని వదులుకుని కేబినెట్ హోదాను స్వీకరించడం వంటి త్యాగానికి ఉదాహరణ ప్రపంచంలో ఎక్కడా మీకు కనిపించదు. జాతీయ సలహా కమిటీ ఛైర్పర్సన్, అది కూడా లాభదాయకమైన కేబినెట్ హోదా. ఒక వివాదం చెలరేగడంతో సోనియా గాంధీ రాజీనామా చేయాల్సి వచ్చింది. ఎన్నికల తర్వాత ఆమె తిరిగి వచ్చేలోపే, మన్మోహన్ సింగ్ ప్రభుత్వం నిబంధనలను మార్చి, చీఫ్ూజ ఛైర్పర్సన్ పదవిని లాభదాయక పదవుల జాబితా నుంచి తొలగించింది. సోనియా గాంధీ ప్రధానమంత్రి కావాలని కోరుకున్నారు. దీనికి నిదర్శనం ఏమిటంటే 1999లో అటల్ బిహారీ వాజ్పేయి ప్రభుత్వం ఒక్క కోల్పోయినప్పుడు, సోనియా గాంధీ అప్పటి రాష్ట్రపతి కె.ఆర్. నారాయణన్ని కలిశారు. రాష్ట్రపతి భవనం నుంచి బయటకు వచ్చిన ఆమె, 'మాకు 272 మంది సభ్యుల మద్దతు ఉంది' అని ప్రకటించారు. అంటే, ఆమె ప్రధానమంత్రి కావాలని ఆశించారు, కానీ మిత్రపక్షాల నుంచి ఆమెకు తగిన మద్దతు లభించలేదు."అంతేకాకుండా, దేశంలో ఎమర్జెన్సీ విధించినందుకు సంజయ్ గాంధీని నిందించడం, అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ దీనిని వ్యతిరేకించారని సోనియా గాంధీ పేర్కొనడంపైనా త్రివేది తీవ్ర విమర్శలు చేశారు. రాజీవ్ గాంధీ పలు సందర్భాల్లో ఎమర్జెన్సీకి మద్దతు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. "1985లో రాజీవ్ గాంధీ చేసిన ఒక ప్రకటనలో ఆయన ఎమర్జెన్సీని వ్యతిరేకించినట్లు ఎక్కడా చెప్పలేదు. పైగా అది సరైన నిర్ణయమేనని సమర్థించుకున్నారు. ఒక విలేకరుల సమావేశంలో ఎమర్జెన్సీ విధింపు గురించి అడిగినప్పుడు రాజీవ్ గాంధీ కొంతసేపు ఆగి, అది సరైన చర్యేనని చెప్పారు. మరి, దివంగత రాజీవ్ గాంధీ చెప్పింది నిజమా? లేక సోనియా గాంధీ చెప్పింది నిజమా?" అని ఆయన ప్రశ్నించారు.అన్నా హజారే ఉద్యమం, ఆర్ఎస్ఎస్ గురించి సోనియా గాంధీ తన పుస్తకంలో వ్యక్తం చేసిన అభిప్రాయాలపై త్రివేది స్పందించారు. "దీని గురించి పెద్దగా చర్చించాల్సిన అవసరం లేదు. అందులో అనేక సాంకేతిక తప్పులు ఉన్నాయి. అన్నా హజారే ఉద్యమం 2011లో మొదలైతే పుస్తకంలో 2012 అని పేర్కొన్నారు. అలాగే, ఆర్ఎస్ఎస్ 1921లో స్థాపించారని అందులో రాశారు. కానీ, ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు డాక్టర్ కేశవ బలిరామ్ హెడ్గేవార్ 1921లో స్వాతంత్ర్య ఉద్యమానికి సంబంధించి జైలులో ఉన్నారు. ఈ పుస్తకాన్ని రాసిన వారు సరైన పరిశోధన చేయలేదని స్పష్టమవుతోంది." అని త్రివేది పేర్కొన్నారు.

# రైతులకు గుడ్?న్యూస్?- రూ.62,370 కోట్ల సబ్సిడీకి కేంద్రం ఆమోదం



**న్యూ ఢిల్లీ:**రబీ సీజన్?లో ఎరువుల కోసం రూ.62,370 కోట్ల సబ్సిడీకి కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోదం తెలిపింది. అలాగే నార్త్, సౌత్ బ్లాక్?లను మ్యూజియంగా మార్చేందుకు అనుగుణంగా యుగే యుగీన్? మ్యూజియం అభివృద్ధికి రూ.3,230 కోట్లు కేటాయించేందుకు నిర్ణయించింది. నోయిడా సెక్టార్ 51 నుంచి గ్రేటర్ నోటియా సెక్టార్? 4 వరకు రూ.2,390 కోట్లతో మెట్రో రైలు మార్గం ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. స్టాండ్?-అప్ ఇండియా పథకానికి, అలాగే ముద్రా యోజన కింద సూక్ష్మ యూనిట్లకు క్రెడిట్? గ్యారెంటీ ఫండ్?ను 5 సంవత్సరాలపాటు కొనసాగించేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం వెల్లడించారు. వాటి పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.ముద్రా రుణాలుసూక్ష్మ పరిశ్రమల కోసం ఉద్దేశించిన 'క్రెడిట్? గ్యారెంటీ ఫండ్ ఫర్ మైక్రో యూనిట్స్?' (సీజీఎఫ్?ఎంయూ) పథకాన్ని కేంద్ర కేబినెట్? మరో 5ఏళ్లపాటు పొడిగించింది. అంటే 2031 మార్చి వరకు ఈ పథకం అందుబాటులో ఉంటుంది. పీఎం ముద్ర యోజన ప్రారంభమైనప్పటి నుంచి 2026 సెప్టెంబర్? వరకు బ్యాంకులు, రుణ సంస్థలు ఏకంగా 60.36 కోట్లకుపైగా రుణాలు మంజూరు చేశాయి. వాటి మొత్తం విలువ రూ.43.34 లక్షల కోట్లు ఉంటుంది. బ్యాంకులు లేదా రుణ సంస్థలు ఇచ్చే ఈ రుణాలకు డిఫాల్ట్ (రుణాలు తిరిగి చెల్లించలేకపోవడం)? రిస్క్ లేకుండా? సీజీఎఫ్?ఎంయూ పథకం రక్షణ లభిస్తుంది. అందుకే ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ఈ రోజు జరిగిన కేబినెట్ సమావేశంలో దీనికి రూ.5వేల కోట్ల మేర నిధులు కేటాయించేందుకు ఆమోదం లభించింది. దీని ద్వారా రూ.12.6 లక్షల కోట్ల విలువైన ముద్రాయోజన రుణాలకు ఊతం లభిస్తుంది. 2016 జనవరిలో ప్రారంభమైన ఈ సీజీఎఫ్?ఎంయూ అనేది ముద్ర యోజన రుణాల వృద్ధిని వేగవంతం చేయడంలో ఒక ప్రధాన ఉత్ప్రేరకంగా పనిచేస్తుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్? పేర్కొన్నారు.స్టాండప్?ఇండియాకేంద్ర కేబినెట్ స్టాండప్? ఇండియా పథకం గడువును 2031 మార్చి 31 వరకు అంచే ఐదేళ్లపాటు పొడిగించింది. మహిళలు, షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగల(ఎస్టీ)ల్లోని వ్యాపారవేత్తలను ప్రోత్సహించడానికి, అలాగే వారిలో పారిశ్రామిక నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఈ పథకాన్ని ప్రారంభించారు. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ, ఈ పథకం ద్వారా రానున్న 5ఏళ్లలో అదనంగా మరో 2.5 లక్షల మంది వ్యాపారవేత్తలకు ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. 2016 ఏప్రిల్?లో ఈ పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు 2.75 లక్షల మందికి పైగా మహిళలు, ఎస్సీ, ఎస్టీ వ్యాపారవేత్తలకు ఈ రుణాలు అందించారు. వాణిజ్య రంగాలు లేదా వ్యవసాయ అనుబంధ రంగాల్లో సరికొత్త గ్రీన్?ఫీల్డ్? సంస్థలను స్థాపించడానికి గాను, ప్రతి షెడ్యూల్డ్? కమర్షియల్? బ్యాంకు శాఖ నుంచి కనీసం ఒక ఎస్సీ లేదా ఎస్టీ లబ్ధిదారునికి, రూ.1 కోటి వరకు రుణాలు అందించడమే లక్ష్యంగా ఈ స్టాండప్? ఇండియా పథకం పనిచేస్తుంది. తక్కువ వడ్డీకి ఇచ్చే ఈ రుణాలకు గరిష్ఠంగా 18 నెలల వరకు మారటోరియం పీరియడ్ ఉంటుంది. అయితే ఈ రుణాలను 7 సంవత్సరాల్లోపు పూర్తిగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ రుణ మొత్తంలో 85 శాతానికి క్రెడిట్ గ్యారెంటీ లభిస్తుంది. దీని ప్రామాణిక గ్యారెంటీ ఫీజు 0.50 శాతంగా ఉంటుంది.

# అజిత్ దోవల్కు అమెరికా సమన్లు!



**న్యూఢిల్లీ:** ఉగ్రవాది గుర్పత్వంత్ సింగ్ పన్నూ ఫిర్యాదు మేరకు నమోదైన కేసులో భారత ప్రభుత్వానికి అమెరికా విదేశాంగశాఖ సమన్లు జారీ చేసింది. పన్నూ ఈ కేసులో ప్రతివాదులుగా జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, రీసెర్చ్ అండ్ ఎనాలిసిస్ వింగ్(రా) మాజీ అధిపతి సమంత్ గోయల్తోపాటు పలువురు భారతీయ అధికారుల పేర్లను పేర్కొన్నాడు. తద్వారా వీరందరికీ అమెరికా సమన్లు జారీ చేసినట్లయ్యింది. గత నెల 9వ తేదీన సదరు సమన్లను అమెరికా విదేశాంగశాఖ.. వాషింగ్టన్లోని భారతీయ రాయబార కార్యాలయానికి పంపించింది. గుర్పత్వంత్ సింగ్కు అమెరికా పౌరసత్వం ఉంది. తనను హత్య చేయించటానికి భారత ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆరోపిస్తూ గతంలో ఆయన కేసు దాఖలు చేశాడు. నిఖిల్గుప్తా అనే భారతీయుడిని ఈ మేరకు నియమించారని పేర్కొన్నాడు. గత నెల 9వ తేదీన సదరు సమన్లను అమెరికా విదేశాంగశాఖ.. వాషింగ్టన్లోని భారతీయ రాయబార కార్యాలయానికి పంపించింది. గుర్పత్వంత్ సింగ్కు అమెరికా పౌరసత్వం ఉంది. ఈ కేసులో అమెరికాలో పోలీసులు దర్యాప్తు జరిపారు. ఈ క్రమంలో నిఖిల్గుప్తా 2023 జూన్లో చెక్ రిపబ్లిక్లోని ప్రేగ్లో అరెస్టయ్యాడు. అతడిని ఆ దేశం అమెరికాకు అప్పగించింది. కాగా, భారతీయ అధికారులకు అమెరికా సమన్లు జారీ చేయటాన్ని భారత విదేశాంగశాఖ తీవ్రంగా ఖండించింది.

# కశ్మీర్లో ఉగ్రవాదుల కాల్పులు.. ముగ్గురు సీఆర్పీఎఫ్ జవాన్లకు గాయాలు




**జమ్మూకశ్మీర్:** జమ్మూకశ్మీర్లోని కుల్గాం జిల్లాలో ఉగ్రవాదులు బుధవారం కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ముగ్గురు సీఆర్పీఎఫ్ జవాన్లు గాయపడ్డారు. కుల్గాం జిల్లాలోని సీఆర్పీఎఫ్ చెక్పాయింట్ వద్ద ఈ ఘటన జరిగింది. టెర్రరిస్టులు బైకులపై చెక్పాయింట్ వద్దకు వచ్చి జవాన్లపై కాల్పులు జరిపి పారిపోయారు. జవాన్లలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. అప్రమత్తమైన బలగాలు.. వెంటనే ఎదురు కాల్పులు జరిపాయి.అలాగే క్విక్ రియాక్షన్ టీమ్స్ (క్యూటీఆర్) కూడా ఘటనా స్థలానికి చేరుకున్నాయి. భద్రతా బలగాలు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. పారిపోయిన ఉగ్రవాదుల కోసం గాలింపు చేపట్టారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. చెక్ పాయింట్ ప్రాంతంలో భద్రతను పూర్తిగా కట్టుదిట్టం చేశారు. ఆ ప్రాంతంలో రాకపోకలు కొనసాగించే వాహనదారులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.

# ఈసీకి సుప్రీంకోర్టు నోటీసులు- ఫారం 6లో మార్పు పిటిషన్లపై విచారణ



**న్యూ ఢిల్లీ** ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై ఎన్నికల సంఘం దాఖలు చేసిన అఫిడవిట్కు సమాధానం ఇచ్చేందుకు పిటిషనర్లకు సుప్రీంకోర్టు 10 రోజుల గడువు ఇచ్చింది. ఎస్ఐఆర్ చట్ట నిబంధనలకు అనుగుణంగానే చేపట్టామని, ఈ ప్రక్రియకు సంబంధించిన నిర్ణయాలను ఎన్నికల సంఘంలోని ముగ్గురు సభ్యులూ ఏకగ్రీవంగా ఆమోదించారని ఈసీ తన అఫిడవిట్లో పేర్కొంది. మరోవైపు, బిహార్లో ఎస్ఐఆర్ సందర్భంగా ఓటరు నమోదు కోసం ఉపయోగించే ఫారం-6లో సుప్రీంకోర్టు అనుమతి లేకుండానే మార్పులు చేశారన్న ఆరోపణలపై దాఖలైన తాజా పిటిషన్పైనా ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్మాల్యా బాగ్చి, జస్టిస్ వీ మోహనతో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ ఆదేశాలు ఇచ్చింది. ఎన్నికల సంఘం సోమవారం రాత్రి దాఖలు చేసిన అఫిడవిట్పై పది రోజుల్లోగా ప్రత్యుత్తర అఫిడవిట్ సమర్పించాలని తొలి పిటిషనర్ రాకేశ్ కుమార్ సింగ్ తరఫున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్ను ఆదేశించింది. ఈ వ్యవహారానికి సంబంధించిన అన్ని అంశాలను పరిశీలిస్తామని ప్రధాన న్యాయమూర్తి స్పష్టం చేశారు. రాజ్యసభ సభ్యురాలు దోలా సేన్ దాఖలు చేసిన మరో పిటిషన్పై ఎన్నికల సంఘం, ఇతర సంబంధిత పక్షాలకు కూడా ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.ఫారం-6లో మార్పులపై వివాదంబిహార్ ఎస్ఐఆర్ ప్రక్రియలో ఫారం-6లో మార్పులు చేశారంటూ దోలా సేన్ తన పిటిషన్లో ఆరోపించారు. ఆమె తరఫున సీనియర్ న్యాయవాది, ఎంపీ మేనకా గురుస్వామి వాదనలు వినిపించారు. ఫారం-6లో చేసిన మార్పులకు సుప్రీంకోర్టు ఆమోదం ఉందని ఎన్నికల సంఘం తప్పుగా పేర్కొంటోందని ఆమె కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఆరోపణలను ఎన్నికల సంఘం తోసిపుచ్చింది. ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు ఉపయోగించే చట్టబద్ధమైన ఫారం-6లో ఎలాంటి మార్పులూ చేయలేదని తన 248 పేజీల అఫిడవిట్లో స్పష్టం చేసింది. ఎన్నికల సంఘం ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఆరోపణలు చేయడం విచారకరమని పేర్కొంది.ఎస్ఐఆర్కు చట్టబద్ధత ఉందన్న ఈసీప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్తో పాటు ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఈసీ తన వైఖరిని వెల్లడించింది. ఎస్ఐఆర్ నిర్వహణకు చట్టపరమైన అధికారం ఉందని, సంబంధిత ఉత్తర్వులకు ఎన్నికల సంఘంలోని ముగ్గురు సభ్యులూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారని అఫిడవిట్లో పేర్కొంది. ఈ అఫిడవిట్ను కోర్టులో దాఖలు చేయడానికి కూడా ముగ్గురు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఉప ఎన్నికల కమిషనర్ భాను ప్రకాశ్ యేతురు తరఫున ఈ సమాధానాన్ని దాఖలు చేశారు.

Printed Published and Owned by Godishala Somaiah Published from H.No 15-76 (V&M)Medipally,(Dist) Medchal Malkajgiri - 500098. Printed at Sree Sesha Sai Enterprises,Plot no 19, IDA Balanagar, Hyderabad Editor: Godishala Somaiah,email: nhnews24@gmail.com ,ph : 9912580066 RNI APTEL/2012/45237